RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 208 వెల - రూ 5 : 00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

గురువారం 01, డిసెంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## చైనా మాజీ అధ్యక్షుడు జియాంగ్ జెమిన్ కన్నుమూత

- ధృవీకరించిన చైనా అధికారిక వార్తా సంస్థ
- ఆధునిక చైనా నిర్మాతల్లో అగ్రగణ్యుడిగా పేరు

బీజింగ్,నవంబర్30(ప్రజామంటలు): చైనా మాజీ అధ్యక్షుడు జియాంగ్ జెమిన్ (96) షాంఘైలో కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్య సమస్యలత బాధపడుతున్న జియాంగ్ జెమిన్ మృతిచెందారని జిన్హువా న్యూస్ ఏజెన్సీ

మిగతా... 2లో



# గుజరాత్ తొలిదశలో 89 స్థానాలకు పోలింగ్

- ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్

గాంధీనగర్,నవంబర్30(ప్రజామంటలు): గుజరాత్‌లో గురువారం తొలి విడత ఎన్నికల పోలింగ్ జరగనుంది. గురువారం డిసెంబర్ 1న జరిగే పోలింగ్ కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. గుజరాత్‌లో తొలి దశ ఎన్నికల్లో సౌరాష్ట్ర-కచ్‌తో సహా దక్షిణ గుజరాత్‌లోని 19 జిల్లాల్లోని 89 స్థానాలకు పోలింగ్ జరగనుంది. గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ జరగనుంది. గుజరాత్ ఎన్నికలు ఢిల్లీ రాజకీయాల్లో కీలకంగా మారనున్నాయి. గుజరాత్‌లో వరుసగా ఏడోసారి కాషాయ జెండాను ఎగురవేసి.. ఎలాగైనా అధికారంలోకి తీసుకురావాలని బీజేపీ సర్వశక్తుల్ని ధారపోసింది. కమలం కంచుకోటను బద్దలుకొట్టాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తుండగా.. ఢిల్లీ, పంజాబ్ సూత్రంతో గుజరాత్‌ను కైవసం చేసుకోవాలని ఆప్ దూకుడును ప్రదర్శించింది. ఇప్పటివరకు గుజరాత్‌లో కేవలం బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్యే ప్రధాన పోటీ ఉండగా.. తాజాగా ఆప్ అరంగేట్రంతో గుజరాత్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది. తొలి విడత పోరులో దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర, కచ్ ఓటర్లు ఈసారి ఎలాంటి తీర్పు ఇస్తారోనని రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది. తొలి దశ ఎన్నికల్లో మొత్తం 788 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. తొలి దశలో మొత్తం 39 రాజకీయ పార్టీల అభ్యర్థులు బరిలో ఉన్నారు. తొలివిడతలో 2 కోట్ల 39 లక్షల మంది ఓటర్లు ఓటు వేయనున్నారు. 6 లక్షల మంది ఓటర్లు తొలిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

మిగతా... 2లో



## ఆప్, కాంగ్రెస్‌ల నుంచి బిజెపికి సవాళ్లు

- స్థానిక సమస్యలే బిజెపికి తలనొప్పులు
- విస్తృతంగా ఏర్పాట్లు చేసిన ఇసి

గాంధీనగర్,నవంబర్30(ప్రజామంటలు): గుజరాత్‌లో తొలిదశ ఎన్నికలకు రంగం సిద్దం అయ్యింది. బహుశా తొలిసారి బిజెపి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. డబుల్ ఇంజన్

మిగతా... 2లో




## మంత్రి గంగుల,ఎంపి వద్దిరాజులకు సిబిఐ నోటీసులు

- నేడు ఢిల్లీలో హాజరు కావాలని ఆదేశాలు
- మంత్రి గంగుల నివాసంలో మరోమారు సోదాలు

హైదరాబాద్,నవంబర్30(ప్రజామంటలు): టీఆర్ఎస్ నేతలపై ఈడీ, సీబీఐ దాడులు కలకలం రేపుతున్నాయి. తాజాగా మంత్రి గంగుల కమలాకర్, టీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు సీబీఐ నోటీసులు అందించింది. ఢిల్లీలో అరెస్ట్ అయిన నకిలీ సీబీఐ అధికారి శ్రీనివాస్‌కు చెందిన కేసులో నోటీసులు అందజేసింది. బుధవారం కరీంనగర్‌లో గంగుల ఇంటికి చేరుకున్న సీబీఐ అధికారులు ఆ సమయంలో ఇంట్లో గంగుల లేకపోవడంతో కుటుంబ సభ్యులకు నోటీసులు అందజేశారు. గురువారం ఢిల్లీలో విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. నకిలీ సీబీఐ అధికారి శ్రీనివాస్‌ను సీబీఐ అధికారులు రెండు రోజుల క్రితం అరెస్ట్ చేశారు. గంగుల, రవిచంద్రతో శ్రీనివాస్ ఉన్న ఫొటోలను సీబీఐ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే వీరిద్దరికీ నోటీసులు జారీ చేశారు. ఇకపోతే మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో మరోమారు సీబీఐ అధికారులు సోదాలు చేపట్టారు. మంత్రి నివాసంతోపాటు ఆయన సోదరులు, బంధువుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. ఇటీవల కాలంలో ఈడీ, ఐటీ అధికారులు మంత్రి గంగుల ఇంట్లో సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. మరోసారి అధికారులు మంత్రి గంగుల ఆయన సోదరులు, బంధువుల ఇళ్లల్లో సోదాలు చేయడం కలకలంరేపుతోంది. గ్రానైట్ వ్యవహారానికి సంబంధించి

మిగతా... 2లో

## తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమే వస్తుంది

- అప్పుడు పేదలను అన్ని విధాలా ఆదుకుంటాం
- గుండెగాం నుంచి మొదలైన పాదయాత్ర
- ఇక్కడి ప్రజలేం పాపం చేశారని ప్రభుత్వానికి ప్రశ్న
- సంజయ్ యాత్రకు ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు



నిర్మల్,నవంబర్30(ప్రజామంటలు): రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమే వస్తుందని బండి సంజయ్ చెప్పారు. పాదయాత్రలో భాగంగా నిర్మల్ జిల్లాలో బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర కొనసాగుతోంది. గుండెగాం సమీపంలో వ్యవసాయ కూలీలతో మాట్లాడిన బండి సంజయ్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇండ్లు, పెన్షన్లు రావడం లేదని కూలీలు తమ సమస్యలను వివరించారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక అందరికి అండగా ఉంటామని బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఉపాధి హామీ కింద కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తోందని ఆయన చెప్పారు. ఆ నిధులను కూడా కేసీఆర్ ప్రభుత్వం దారి మళ్లిస్తోందని ఆరోపించారు. తెలంగాణలో పెద్దల రాజ్యం పోవాలి.. పేదల రాజ్యం రావాలి అంటూ నినాదాలు చేశారు. తెలంగాణలో పేదోళ్ల రాజ్యం వస్తేనే.. ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అంతకుముందు గుండెగాంలోకి ప్రవేశించిన బండి సంజయ్‌కు గ్రామస్తుల నుంచి స్వాగతం లభించింది. వెల్కమ్ టూ గుండెగాం అని పూలతో నేలపై రాసి గ్రామస్తులు స్వాగతం పలికారు. బండి సంజయ్ పై పూలవర్షం కురిపిస్తూ ఆహ్వానించారు. ప్రజా సంగ్రామ యాత్రకు.. మహిళలు హారతులతో స్వాగతం పలుకగా.. గ్రామ యువత టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. గుండెగాం పరిస్థితి చూస్తుంటే గుండె తరుక్కుపోతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. గుండెగాంలో 250 కుటుంబాలనే కాపాడలేనోడు.. తెలంగాణను ఏం కాపాడుతారని విమర్శలు గుప్పించారు. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, రాష్ట్రాన్ని రూ.5 లక్షల కోట్ల అప్పుల పాలు చేశారని ఆరోపించారు. గుండెగాం ప్రజలు ఏం పాపం చేశారు..? ఏటా ఊరు మునిగిపోతున్నా ఎందుకు పట్టించు కోవడం లేదు..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా కష్టాలు, కన్నీళ్లే కనిపిస్తున్నాయని, తెలంగాణను ముఖ్యమంత్రి కేసీఆర్ సర్వ నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ సొమ్మును పంజాబ్ కు పంచి పెడుతూ..

మిగతా... 2లో




## పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఎప్పటికీ భారత్ అంతర్భాగమే

- ఎప్పటికైనా వెనక్కి తెచ్చుకోవాల్సిందే
- రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ,నవంబర్30(ప్రజామంటలు): పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో భాగమేనని అది ఇండియాకు చెందినదని, సమయం వచ్చినప్పుడు వెనక్కి తెచ్చుకుంటామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఓ జాతీయ ఛానల్‌కు బుధవారంనాడు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను వెనక్కి తెచ్చుకోవడం సహా భారత ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలు ఇచ్చినా అమలు చేసేందుకు భారత ఆర్మీ సిద్ధంగా ఉందని నార్తరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

మిగతా... 2లో

## అంగన్‌వాడీలకు ఆత్మగౌరవం కల్పించిన కెసిఆర్

- కేంద్రంతో సంబంధం లేకుండా వేతనాలు పెంచిన ఘనత
- సిద్దిపేట జిల్లాలో మరో 104 మందికి నియామక పత్రాలు
- దేశంలో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదన్న హరీష్ రావు



సిద్దిపేట,నవంబర్30 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీలకు ఆత్మగౌరవం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. అంగన్‌వాడీ లకు అధిక వేతనాలు ఇస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. డబుల్ ఇంజిన్ పాలిస్తున్న రాష్ట్రాల్లో సైతం అంగన్‌వాడీలకు అరకొర వేతనాలు అందిస్తున్నారని తెలిపారు. అంగన్‌వాడీల సేవలను, వారి పనితీరును గుర్తించి వేతనాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లాలో మరో 104 మంది నూతన అంగన్‌వాడీ టీచర్లు, మినీ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు హరీశ్‌రావు పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అంగన్ వాడీలకు దేశంలోనే అత్యధిక వేతనం సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్నదని చెప్పారు. కేంద్రం ఇచ్చే గౌరవ వేతనంతో పనిలేకుండా మన సీఎం కేసీఆర్ వేతనాలు పెంచారు. అరకొర సౌకర్యాలు, అగౌరవంగా నడిచే అంగన్‌వాడీలను పక్కా భవనాలు, స్కూల్స్ లోకి మార్చి మరింత గౌరవం పెంచాలని సీఎం కేసీఆర్ ఆలోచిస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. ప్రధాని స్వంత రాష్ట్రమైన గుజరాత్‌లో అంగన్‌వాడీ టీచర్లకు తక్కువ వేతనాలు ఉన్నాయని, కానీ మన తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ టీచర్లకు రూ.13,650, మినీ అంగన్ వాడీ టీచర్లకు రూ.7,800, అంగన్ వాడీ హెల్పర్లకు రూ.7,800 చొప్పున

మిగతా... 2లో






## వికారాబాద్‌లో 4 అసెంబ్లీ సీట్లు మావే

- జిల్లా పర్యటనలో బిఎస్పీ నేత ప్రవీణ్ కుమార్ ధీమా

వికారాబాద్,నవంబర్30(ప్రజామంటలు): జిల్లాలో నాలుగు అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంటామని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలో పర్యటించిన ఆయన... స్థానిక చౌరస్తాలో జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. జిల్లాలో మొదటిసారిగా పర్యటించిన ఆయనకు పార్టీ నాయకులు కార్యకర్తలు

మిగతా... 2లో



## డిసెంబర్ 9న మెట్రో 2.0కు శంకుస్థాపన

- మెట్రో రైలు రెండోదశ పనులకు స్థల పరిశీలన చేయాలి
- మెట్రో రైల్ విస్తరణ పనుల ఏర్పాట్లపై మంత్రులతో సమీక్షించిన కెటిఆర్

హైదరాబాద్,నవంబర్30(ప్రజామంటలు): మెట్రో రైల్ విస్తరణ పనుల శంకుస్థాపన ఏర్పాట్లపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశానికి మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. డిసెంబర్ 9వ తేదీన మెట్రో రైల్ రెండో దశ పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంపై చర్చించారు. ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికి మెట్రో కారిడార్ దోహద పడుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. శంకుస్థాపన ప్రాంతంలో రెండు రోజుల్లో ఏర్పాట్లు చేయాలని

మిగతా... 2లో



## తెలంగాణ అభివృద్ధిపై షర్మిల విషప్రచారాలు..

- తెలంగాణలో పాదయాత్ర కాదు.. ఏపిలో ఓదార్పు యాత్ర చేయాలి
- ఏ ఎంబసీలో షర్మిల వీసా తీసుకుని హైదరాబాద్ వచ్చారు
- తండ్రి లాగానే విషపు నవ్వుతో బయలుదేరారు
- విభజన సమస్యలు ఎందుకు ప్రస్తావించడం లేదు
- షర్మిల వెనక ఉన్నదెవరో త్వరలోనే బయట పెడతాం
- తెలంగాణను దోచుకునే కుట్రలో భాగంగానే పాదయాత్ర
- మీడియా సమావేశంలో ఘాటు విమర్శలు చేసి గొంగిడి సునీత,మాలోత్ కవిత

హైదరాబాద్,నవంబర్30(ప్రజామంటలు): తెలంగాణలో విషపు నాగులు తిరుగుతున్నాయని టిఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. షర్మిల వెనుక ఎవరున్నారో త్వరలో బయటపడుతుందన్నారు. ఏపీలో రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారో..నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు ఎందుకు ఎదురు చూస్తున్నారో షర్మిల అన్న ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అడిగితే సమాధానం చెబుతారని చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి లాగానే షర్మిల విషపునవ్వు నవ్వుతూ తెలంగాణలో తిరుగుతున్నారని గొంగిడి సునీత ఆరోపించారు. ఆమె నాన్న పేరు చెప్పుకుని తిరగడం తప్ప షర్మిలకు ఐడెంటిటీ ఏముందని ప్రశ్నించారు. ఎంపీ మాలోత్ కవితతో కలిసి

మిగతా... 2లో

# అంగన్‌వాడీలకు ఆత్మగౌరవం కల్పించిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

అత్యధిక వేతనాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇలా దేశంలో మరేదైనా రాష్ట్రంలో ఉందా అని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అంగన్‌వాడీల వేతనాల్లో కేంద్రం వాటా 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వ వాటా 10 శాతం ఉండగా, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రం వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించిందని, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలను 10 శాతం నుంచి 40 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుని, కేంద్ర ప్రభుత్వం తమ బాధ్యతల నుంచి తప్పుకుంటుందని మంత్రి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం పెరిగిన వేతనాల ప్రకారం కేంద్ర వాటా 60 శాతం ఉండాల్సి ఉండగా, అంగన్ వాడీ టీచర్ల వేతనాల్లో 19 శాతం, అంగన్ వాడీ హెల్పర్ల వేతనాల్లో 17 శాతం మాత్రమే ఇస్తున్నదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడీ వేతనాలకు తన వాటా కింద 40 శాతం వాటా ఇవ్వాల్సి ఉండగా, అంగన్ వాడీలకు ఇచ్చే వేతనాల్లో రాష్ట్రం వాటా 80 శాతం, అంగన్ వాడీ హెల్పర్ల వేతనాల్లో 82 శాతం ఉండటం మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఔదార్యానికి, అంగన్ వాడీల పట్ల ఆయనకు ఉన్న ప్రేమకు ఇదొక నిదర్శనమని మంత్రి వెల్లడించారు. అంగన్ వాడీలు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ ఏడాది అక్టోబరు నెలలో 30 శాతం పెంచుతూ తీసుకున్న నిర్ణయం తెలిసిందే. ఈ ఏడాది జూలై నెల నుంచి అమలు చేస్తామని ప్రకటించి, పెంచిన వేతనాలు డిసెంబర్ నెల నుంచి అంగన్ వాడీ ఉద్యోగుల ఖాతాలలో పడుతున్నాయని చెప్పేందుకు సంతోషిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దీనితో 67 వేల 411 మంది అంగన్ వాడీ ఉద్యోగులకు లబ్ధి చేకూరిందని ఆర్థిక మంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు. ఢిల్లీ, కేరళలో రూ. 10 వేలు ఇస్తుంటే, మన పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలం రూ. 7 వేలు మాత్రమే ఇస్తున్నారు. హెల్పర్ల జీతాలు రూ.5 వేలు లేదా రూ.6 వేలకు మించడం లేదు. బీజేపీ పాలిత గుజరాత్‌లో రూ. 7,800 ఉండగా, ఉత్తరప్రదేశ్‌లో రూ. 8 వేలు ఇస్తున్నారు.

## పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఎప్పటికీ భారత్ అంతర్భాగమే

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల స్పష్టంచేసిన నేపథ్యంలో రక్షణ శాఖ మంత్రి తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) విషయంలో గతంలోనూ రాజ్‌నాథ్ సింగ్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 27న శ్రీనగర్‌లో జరిగిన ఇన్‌ఫ్రాంట్రీ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పీఓకేలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని, దీనికి పాక్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు. పాక్ చట్టవిరుద్ధంగా ఆక్రమించుకున్న కశ్మీర్ భూభాగాలను వెనక్కి తెచ్చుకోవా లంటూ 1994లో పార్లమెంటు ఆమోదించిన తీర్మానాన్ని అమలు చేసేందుకు భారత ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పాకిస్థాన్‌ను ప్రస్తావిస్తూ, భారీ ఆయుధాలు పంపడం, కశ్మీర్ అంశాన్ని ఐక్యరాజ్య సమితి, ఓసీసీలో లేవనెత్తడం వల్ల వాళ్లు సాధించేదేమీ లేదని, అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని, ఆయుధాలు, మాదక ద్రవాలు పంపడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని పొరుగుదేశాన్ని తప్పుపట్టారు.

## మంత్రి గంగుల,ఎంపి వద్దిరాజులకు సిబిఐ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. దీనికి సంబంధించి మంత్రి సోదరుడిని ఇప్పటికే ఈడీ అధికారులు హైదరాబాద్‌లో విచారించారు. ఈ నేపథ్యంలో అధికారులు మరోసారి గంగుల కమలాకర్ నివాసం, ఆయన సోదరుల ఇంటికి రావడం రాజకీయంగా కలకలం రేగుతోంది. అధికారులు మూడు బృందాలుగా విడిపోయి సోదాలు చేపట్టారు. నకిలీ సీబీఐ అధికారి మంత్రి కమలాకర్‌తో టచ్‌లో ఉన్నట్లు సీబీఐ నిర్ధారించింది. నకిలీ సీబీఐ అధికారి శ్రీనివాస్ చాలా కాలంగా పలువురు రాజకీయ నాయకులతో సంప్రదింపులు జరిపి.. ఈడీలో చాలా మంది సీనియర్ అధికారులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ప్రచారం చేసుకున్నారు. ఇటీవల గంగుల కమలాకర్‌కు చెందిన గ్రానైట్ సంస్థలపై ఈడి సోదాలు చేసిన విషయం తెలిసిందే. ఈడీ సోదాల నుంచి ఉపశమనం పొందేలా చూస్తానంటూ గంగుల కమలాకర్‌కు నకిలీ సీబీఐ శ్రీనివాస్ హామీ ఇచ్చినట్టు సమాచారం. అందుకు ప్రతిగా కోటి రూపాయలు డిమాండ్ చేసినట్టు తెలియవచ్చింది. ఢిల్లీలోని తమిళనాడు భవన్‌లో నకిలీ సీబీఐ ఆఫీసర్ శ్రీనివాసుని సీబీఐ అదుపులోకి తీసుకుంది. నోటీసులు అందుకున్న గంగుల కమలాకర్, ఆయనతో పాటు నోటీసులు అందుకున్న రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గురువారం ఢిల్లీలోని సీబీఐ కార్యాలయంలో హాజరుకావాలని ఈడీ పేర్కొంది. దీంతో మంత్రి గంగుల, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రేపు ఢిల్లీ వెళ్ళనున్నట్టు సమాచారం.

# తెలంగాణ అభివృద్ధిపై షర్మిల విషప్రచారాలు..

(మొదటి పేజీ తరువాయి)

టీఆర్ఎస్ ఎల్పీలో బుధవారం మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో విష నాగులు తిరుగుతున్నాయని, షర్మిల ప్రస్థానం ఎటు వైపు అని, ఏ లక్ష్యంతో పాదయాత్ర చేస్తుందని నిలదీశారు. తెలంగాణ వ్యతిరేక భావాన్ని షర్మిల కొనసాగిస్తుందని ఆరోపించారు. ఆడబిడ్డగా తెలంగాణ ప్రజలు షర్మిలను గౌరవించారని, ఆమె వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు. 2004లోనే టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను షర్మిల తండ్రి.. వైఎస్సార్ కొనుగోలు చేశారని మండిపడ్డారు. ప్రజల కోసం చేస్తున్న పాదయాత్ర అయితే.. విభజన సమస్యల గురించి ఒక్కసారి అయినా కేంద్రాన్ని అడిగారా అని నిలదీశారు. షర్మిలకు తెలంగాణ ప్రజల కష్టాలు, గిరిజన బిడ్డల తంటాలు తెలుసాఅని ప్రశ్నించారు. షర్మిల ఏ ఎంబసీలో వీసా తీసుకొని తెలంగాణ కు వచ్చారో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ అభివృద్ధి పై ఓర్వలేక టీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని గొంగిడి సునీత తెలిపారు. ఇప్పుడు ఏపీలో ఓదార్పు అవసరమని..అక్కడకు వెళ్లి పాదయాత్ర చేసుకోవాలని సూచించారు. యాత్ర పేరుతో ఇక్కడ అసత్యాలు, అబద్దాలు ఆడితే తెలంగాణ ప్రజలు సహించరని పేర్కొన్నారు. షర్మిల చేస్తున్న వ్యాఖ్యలను విని తట్టుకోలేకనే పాదయాత్రను టీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారని తెలిపారు. తెలంగాణ ఆఫ్ఘనిస్తాన్ అయితే.. ఇక్కడ షర్మిల ఎందుకు ఉంటున్నారని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ప్రశ్నించారు. ఏపీలో రైతుల మోటార్లకు మీటర్లు పెడుతున్నారని, దీనిపై షర్మిల ఎందుకు ప్రశ్నించడం లేదని, అక్కడి సమస్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు. షర్మిల వెనుక ఎవరు ఉండి నడిపిస్తున్నారో త్వరలోనే బయటపెడుతామన్నారు. తండ్రిలాగే అధికారం వస్తుందని షర్మిల పాదయాత్ర చేపట్టిందని, నాటి ఆంధ్రా పాలకుల వైఖరిని తెలంగాణలో అనుసరిస్తున్నారని విమర్శించారు. చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకుంటుందని, దేశంలో అన్నిరంగాల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. కుట్రలు చేస్తూ తెలంగాణను ఆగం చేయాలని షర్మిల పాదయాత్ర చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు నెరవేర్చ లేదని, దీనిపై స్పందించారా? అని నిలదీశారు. బయ్యారం ఉక్కు ఫ్యాకరీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీపై షర్మిల ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. వైఎస్ జగన్, కేవీపీ ఇద్దరు తెలంగాణ వద్దని పార్లమెంట్‌లో ప్లకార్డులు పట్టుకున్నారని, తెలంగాణ అభివృద్ధి షర్మిలకు ఇష్టం లేదన్నారు. ఇప్పుడు ఓదార్పు యాత్రలు ఏపీకి అవసరమని, అక్కడ పాదయాత్ర చేపట్టాలని సూచించారు. తెలంగాణ కోసం అహర్నిశలు పోరాటం చేసిన ఘనత టీఆర్ఎస్ పార్టీదన్నారు. షర్మిలను అడ్డుకున్నది మహిళలే అని గుర్తించాలని, పాదయాత్రకు అడ్డు చెప్పలదేన్నారు. తెలంగాణలో విషపు బీజాలు నాటడానికి షర్మిల ప్రయత్నం చేస్తున్నారని, ఆమె ఆటలు సాగవన్నారు. తెలంగాణలో అధికారం కోసం షర్మిల కుట్రలు చేస్తున్నారని, తెలంగాణ సమాజం గురించి తెలుసుకుని షర్మిల వ్యవహరించాలని సూచించారు. పోలీసులను ఆర్ఎస్ఎస్‌తో పోల్చారని, ఆ విధానం షర్మిలకు తెలుసని, తమకు తెలియదన్నారు. టీఆర్ఎస్‌పై మానసిక దాడి చేస్తున్నారని,

దీన్ని చూస్తూ ఎలా ఉండాలని ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక ముందు ఒక లెక్క అని..షర్మిల ఆటలు తెలంగాణాలో సాగవు అన్నారు. షర్మిల వ్యవహార శైలితో సెటిలర్ల విశ్వాసం కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు. కోలాటం ఆడటం తెలుసు.. బతుకమ్మ ఆడటం తెలుసు.. నకరాలు కొడితే ఎలా సమాధానం చెప్పాలో కూడా తెలుసన్నారు. ఐటీ దాడులు చేపిస్తున్న వాళ్ళు, సీబీఐ దాడులు చేయిస్తున్న వాళ్ళే షర్మిల వెనక వున్న విషపు నాగులు అని గొంగిడి సునీత ఆరోపించారు. టీఆర్ఎస్ నేతలను ఇష్టమొచ్చినట్టు దుర్భాషలాడితే తాము చేతులు కట్టుకుని కూర్చోవాలా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ పై విషం చిమ్మేందుకే షర్మిల పాదయాత్ర చేస్తున్నారని ఎంపీ మాలోతు కవిత ఆరోపించారు. మొన్నటి ఎలక్షన్ లో షర్మిల ఆంధ్రాలోనే ఓటు వేశారని చెప్పారు. ఆమె ఇష్టమొచ్చినట్టు విమర్శలు చేసినా ఓపికతో భరిస్తూ కార్యాకర్తలు సంయమనం పాటించారని...రేపటి నుంచి తాము కార్యకర్తలను ఆపలేమన్నారు. షర్మిల పద్దతి మార్చుకోవాలని.. ఏం జరిగినా మేము బాధ్యులము కాదన్నారు. ముఖ్యమంత్రిపై విమర్శలు చేసిన షర్మిల సీఎం కేసీఆర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. తెలంగాణలో షర్మిల పొర్లు దండాలు పెట్టినా ప్రజలు నమ్మరని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. కేసీఆర్ కుటుంబం, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై విషం చిమ్మడమే షర్మిల లక్ష్యమని ఆరోపించారు. జగన్ కు తెలంగాణకు ఏం సంబంధమని, ఎవరి రాష్ట్రం వాళ్లదేనన్నారు. పక్క రాష్ట్ర సీఎంగా గౌరవిస్తామన్నారు. బయ్యారం గనులను దోచుకున్నది షర్మిల కుటుంబమేనని, తెలంగాణను దోచుకోవ డానికే షర్మిల పాదయాత్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్రాలో పప్పులు ఉడకట్లేదనే తెలంగాణలో షర్మిల డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. షర్మిల తన మాటలు అదుపులో ఉంచుకోక పోతే టీఆర్ఎస్ కార్యకర్తలను ఆపడం మా వల్ల కాదని, తెలంగాణలో ప్రజా సమస్యల గురించి మాట్లాడ కుండా కేవలం వ్యక్తిగత విమర్శలు చేస్తూ దిగజారుతున్నారన్నారు. తెలంగాణకు రావాల్సిన విభజన చట్టం హామీల గురించి షర్మిల ఎందుకు మాట్లాడట్లేదని నిలదీశారు. ఆంధ్రాలో ఓటు వేసి తెలంగాణ రాజకీయాల గురించి షర్మిల మాట్లాడటం విడ్డూరంగా ఉందని, తెలంగాణలో షర్మిలకు కేఏ పాల్ కన్నా తక్కువ ఓట్లు వస్తాయన్నారు. షర్మిల కుటుంబం మొత్తం తెలంగాణ వ్యతిరేక కుటుంబం మానుకోట ఘటనలో జగన్‌ను వంగపల్లి దాటనివ్వలేదన్నారు. షర్మిలపై సంస్కారంతోనే ఉన్నామని, కానీ షర్మిల మాట్లాడే పద్ధతి మాత్రం బాగోలేదన్నారు.

## డిసెంబర్ 9న మెట్రో 2.0కు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. గురువారం మంత్రులు క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేయాలని కేటీఆర్ సూచించారు.మైండ్‌స్పేస్ జంక్షన్ వద్దగల రాయదుర్గం మెట్రో టర్మినల్ నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు మెట్రో రైల్ మార్గాన్ని నిర్మించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించిన సంగతి

తెలిసిందే. ఈ విషయాన్ని మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో వెల్లడించిన విషయం విదితమే. మెట్రో రైల్ రెండో దశ ప్రాజెక్టు నిర్మాణానికి డిసెంబర్ 9వ తేదీన సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేస్తారని ప్రకటించారు. మైండ్‌స్పేస్ జంక్షన్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు రూ.6,250 కోట్ల అంచనా వ్యయంతో 31 కి.మీ. పొడవున రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఆధ్వరంలో చేపట్టే ఈ ప్రాజెక్టు మూడేండ్లలో పూర్తవుతుందని పేర్కొన్నారు. ఇది కాకుండా బీహెచ్ఈఎల్-లక్డీకాపూల్, నాగోల్-ఎల్బీనగర్ మధ్య మరో 31 కి.మీ మేర మెట్రో విస్తరణ కోసం డీపీఆర్‌ను పంపి కేంద్రంతో చర్చలు జరుపుతున్నట్టు తెలిపారు.

## వికారాబాద్‌లో 4 అసెంబ్లీ సీట్లు మావే

(మొదటి పేజీ తరువాయి)

ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని ఆలంపల్లి నుండి ఎన్టీఆర్ చౌరస్తాకు భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా బైంసాలో బండి సంజయ్ చేసిన విద్వేషపూరిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఆంధ్ర విద్యుత్ ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వడం కోసం 3వేల మంది తెలంగాణ విద్యుత్ ఉద్యోగులతో 7 సంవత్సరాలు గొడ్డు చాకిరీ చేయించుకుని, వారిని రివర్సన్ చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ తో పాటు బహుజన సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు క్రాంతి కుమార్, జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్ తొలిదశలో 89 స్థానాలకు పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

మొదటి దశకు 25 వేల 430 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. 34,324 బ్యాలెట్ యూనిట్లు, 34,324 కంట్రోల్ యూనిట్లు, 38,749 వీవీప్యాట్‌లను వినియోగించనున్నారు. పోలింగ్ నేపథ్యంలో బూత్‌ల వద్ద కేంద్ర పారామిలటరీ బలగాలను మోహరించారు. తొలిదశ ఎన్నికల పోలింగ్ గురించి ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం..మొత్తం ఓటర్లు.. 2,39,76,670 ఉండగా పురుషులు: 1,24,33,362,మహిళలు: 1,15,42,811, ట్రాన్స్‌జెండర్లు 497 మంది ఉన్నారు. కాగా, డిసెంబర్ 5వ తేదీన రెండో దశ పోలింగ్ జరుగుతుంది. రెండోదశలో 93 స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 8న ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు.

## చైనా మాజీ అధ్యక్షుడు జియాంగ్ జెమిన్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించింది. జియాంగ్ జెమిన్ మృతిని ప్రకటిస్తూ కమ్యూనిస్టుపార్టీ, పార్లమెంట్, మంత్రివర్గం, సైన్యం జారీ చేసిన ఓ లేఖను కూడా ప్రచురించింది. పార్టీకి, సైన్యానికి, చైనా జాతికి జియాంగ్ జెమిన్ మరణం తీరని లోటు. ఆయన మరణం మాకు తీవ్ర వేదన మిగిల్చింది. జెమిన్ మంచి వ్యూహకర్త, గొప్ప దౌత్యవేత్త, పార్టీ అత్యున్నత నాయకుడు అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. 1989లో తియానన్మెన్ స్క్వేర్ ఘటన తర్వాత డెంగ్ షావోపింగ్ నుంచి జెమిన్ అధికారం చేపట్టారు. అప్పటికే అంతర్జాతీయంగా చైనా తీవ్ర విమర్శలు, ఆరోపణలను మూటగట్టుకుంది. దానిని తిరిగి గాడినపెట్టిన ఘనత జియాంగ్ జెమిన్‌కే దక్కుతుంది. హాంకాంగ్‌పై పట్టు సాధించడం, 2008 ఒలింపిక్స్ బిడ్‌ను గెలుచుకోవడం, ప్రపంచ వాణిజ్య సంస్థలో భాగస్వామి కావడం వంటి కీలక పరిణామాలు జియాంగ్ జెమిన్ హయంలోనే జరిగాయి. 2002లో జియాంగ్ జెమిన్ పదవీ విరమణ చేసే నాటికి చైనా దాదాపు సూపర్‌పవర్ హోదాను అందుకొంది. జెమిన్ చైనా కమ్యూనిస్టు పార్టీలో అత్యంత కీలకమైన షాంఘై గ్యాంగ్ వర్గానికి చెందిన వ్యక్తి. ఆయన రాజకీయాల నుంచి వైదొలగినా పార్టీలో చాలాకాలం ఆయన వర్గం బలంగా ఉంది. షీజిన్‌పింగ్ అధికారం చేపట్టాక జియాంగ్ జెమిన్ వర్గాన్ని అణచి వేశారనే ప్రచారం జరిగింది. చైనా కుబేరుల్లో ఒకరైన అలీబాబా గ్రూప్ అధినేత జాక్ మా బిజినెస్ టైకూన్‌గా మారటంలో జియాంగ్ జెమిన్ పాత్ర చాలా ఉందని చెబుతారు.

## షర్మిల పాదయాత్ర వెనక కుట్ర

### నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది ఆరోపణ

**వరంగల్,నవంబర్30(ప్రజామంటలు):** షర్మిల పాదయాత్ర వెనుక పెద్ద కుట్ర ఉందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. తన అన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ లో ఎలాంటి ప్రజా సమస్యలు లేవా...? ఇక్కడికి వచ్చి ఎందుకు పర్యటన చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ పాదయాత్ర వెనుక అంతర్గతంగా కుట్ర దాగి ఉందన్నారు. షర్మిల టీఆర్ఎస్ నేతలపై ఇష్టమొచ్చినట్టు ఆరోపణలు చేస్తే తెలంగాణ సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకోదన్నారు. షర్మిల ఎక్కడికక్కడే ప్రజాగ్రహం చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. షర్మిల అన్న ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖరాయడం వల్లే నర్సంపేట ప్రజల 70 ఏళ్ల కల ఆవిరైందన్నారు. గోదావరి జలాలు రాకుండా ఆపారు.. అది కుట్ర కాదా అని ప్రశ్నించారు.

# తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమే వస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రజల బతుకులను గాలి కొదిలేస్తారా..? అని నిల దీశారు. ఈసారి వర్షాలు వచ్చి గ్రామం ముంపునకు గురైతే గుండెగాంను అద్దంలా మెరిపిస్తామని హామీ ఇచ్చారు. పేదోళ్ల జాగాల్లోనే పోలీస్ స్టేషన్లు, ర్ స్టేషన్లు కడుతున్నారని బండి సంజయ్ చెప్పారు. కమీషన్ల కోసం టీఆర్ఎస్



టీఆర్ఎస్ నేతలను తీసుకొచ్చి గ్రామంలో కట్టేయండి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండెగాం బాధితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లు పూర్తికాక ముందే చిన్నపాటి వర్షానికే కురుస్తున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ పాలనలో పిల్లల్ని కనాలంటేనే భయపడుతున్నారని, పుట్టబోయే బిడ్డపైనా రూ. 1.2 లక్షల అప్పు చేశారని విమర్శించారు. కేసీఆర్ కు పేదలంటే మంట అని, కేసులు పెట్టి వేధిస్తూనే ఉంటారని అన్నారు. పేదలకు బీజేపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కేసీఆర్ సంగతి చూస్తామని, బీజేపీ అధికారంలోకి రాగానే నేతలు గద్దల్లా వాలిపోతారని, గుండెగాం ప్రజల సమస్య పరిష్కారం కోసం ఉధృత పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ గుండెగాం గ్రామానికి రావాలని, లేనిపక్షాన గ్రామస్తులే కేసీఆర్ దగ్గరికి వెళ్లి, ఆయన సంగతి ఏందో చూస్తారన్నారు. ఉపాధి హామీ నిధులను కూడా కేసీఆర్ దారి మళ్లిస్తున్నారన్న బండి సంజయ్..రాష్ట్రంలో దోచుకున్న సొమ్మును పత్తాలు, డ్రగ్స్, ఢిల్లీ లిక్కర్ స్కాంలో పెడుతున్నారని ఆరోపించారు. మరో ఆరు నెలల తరువాత రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## అఫ్ఘాన్‌లో భారీ పేలుడు: 15మంది దుర్మరణం

**కాబూల్,నవంబర్30(ప్రజామంటలు):** ఆఫ్ఘనిస్థాన్ సిటీ ఏబక్లోని జహదియా సెమినరీ వద్ద బుధవారం మధ్యాహ్నం అత్యంత శక్తివంతమైన బాంబు పేలుడు సంభవించింది. ఈ పేలుడులో సుమారు 15 మంది దుర్మరణం పాలయ్యారు. 27 మంది గాయపడ్డారు. మధ్యాహ్నం ప్రార్థనల సమయంలో ఈ పేలుడు జరిగినట్టు ఆఫ్ఘనిస్థాన్ టోలో వార్తా సంస్థ తెలిపింది. ఏబక్‌లోని రెలిజియస్ స్కూల్‌ను బాంబు తాకినట్టు హోం శాఖ ప్రతినిధి అబ్దుల్ నఫి టకోర్ తెలిపారు. ఈ ఘటనకు తామే బాధ్యులమని ఇంతవరకూ ఏ సంస్థా ప్రకటించలేదు. 2021 ఆగస్టులో తాలిబన్లు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ హింసాత్మక చర్యలకు పాల్పడుతోంది. ప్రధానంగా షియా ముస్లిం మైనారిటీలను టార్గెట్‌గా చేసుకోవడంతో పాటు గతంలో తాలిబన్లతో సంబంధం ఉన్న సున్నీ మసీదులు, మదరసాలపై బాంబు దాడులు జరుపుతోంది. తాలిబన్లు, ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ కరడుగట్టిన సిద్ధాంతాలు కలిగి ఉన్నప్పటికీ, బద్ధశత్రువులుగా ఉన్నారు.



## ఆప్, కాంగ్రెస్‌ల నుంచి బిజెపికి సవాళ్లు

(మొదటి పేజీ తరువాయి)

సర్కార్ ఇక్కడ ఉన్నా స్థానిక సమస్యల పరిష్కారంలో ఆ పార్టీ విఫలం కావడంతో ఆప్, కాంగ్రెస్ పార్టీల నుంచి పోటీని ఎదుర్కొంటోంది. తొలిదశ ఎన్నికలు డిసెంబర్1న మలిదశ ఎన్నికలు 5న జరగనున్నాయి. ఈ క్రమంలో ఇసి పటిష్ట ఏర్పాట్లు చేసింది. ఆయా ప్రాంతాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల సామాగ్రి తీసుకుని అధికారులు పోలింగ్ కేంద్రాలకు బయలుదేరారు. బిజెపికి వ్యతిరేకంగా ఆప్ అధినేత కేజ్రీవాల్ దృష్టి పెట్టారు. బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపారు. కాంగ్రెస్ తరపున రాహుల్, ఖర్గే, చిదంబరం తదితర నేతలు ప్రచారం చేపట్టారు. ఈ క్రమంలో బిజెపి నుంచి అత్యధికులు ప్రచారం నిర్వహించారు. మోడీ, అమిత్ షా, నడ్డా, యోగి ఆదిత్యనాథ్ తదితరులు ప్రచారం చేపట్టారు. అందుకే రాష్ట్రంలో హిందూత్వ ఓట్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని ఓటర్లను తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నాయకునిగా ఉన్న విజయ్ రూపానీని తన మంత్రివర్గంతో సహా రాజీనామా సమర్పించాలని సెప్టెంబర్ 11న అధిష్టానం ఆదేశించి, ఆ స్థానాన్ని ఎవరూ ఊహించని రీతిలో భూపేంద్ర పటేల్‌కు కట్టబెట్టడంతో పాటు కొత్త వ్యక్తులను మంత్రివర్గం లోకి తీసుకున్నారు. ఈసారి గుజరాత్‌లో గెలుపు అంత తేలిక కాదనే విషయాన్ని బిజెపి అగ్రనేతలు పసిగట్టారు. ముఖ్యమంత్రిని, మంత్రివర్గ సభ్యుల్ని మార్చడం అనేది దీర్ఘకాలంగా బిజెపి వ్యూహంలో భాగంగా ఉంటూ వస్తున్నది.గుజరాత్‌లో 1996-98 మధ్య కాలంలో చీలిక నాయకుడైన శంకర్ సింగ్ వాఘేలా నాయకత్వంలోని పాలనా కాలాన్ని మినహాయిస్తే...1995 నుండి నిరంతరాయంగా బిజెపి పాలన సాగిస్తోంది. అలాంటి చోట ఈసారి ఎన్నికల్లో గెలిచేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోంది. అయిన ప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలోని ఉన్నత స్థాయి అధికారులను మార్చడం ఆ పార్టీలో నెలకొన్ని భయాందో ళనలకు సంకేతంగా చూడాలి. మార్చి 2022 నుండి మొదలుకొని ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికే తన స్వరాష్ట్రాన్ని 12 దఫాలు సందర్శించారు. గత ఆరు నెలల్లోనే 10 సార్లు సందర్శించారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రకటించి, బిజెపి మళ్ళీ అధికారం చేపట్టడానికి అవసరమైన మెజారిటీ సాధించిన మరుసటి రోజున మోడీ మొదటిసారి అంటే మార్చి 11, 12 తేదీల్లో గుజరాత్‌లో పర్యటించారు. ఆ పర్యటనలో భాగంగా అహ్మదాబాద్‌లో, ఆ పక్కనున్న గాంధీనగర్‌లో రోడ్ షోలు నిర్వహించి... పొంగి పొర్లుతున్న ఉత్సాహంతో గుజరాత్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికల విజయంతో ప్రయోజనం పొందే స్పష్టమైన సూచిక ఇది. రోడ్ షోలు, బహిరంగ సభలు, సమావేశాలతో పాటుగా తన స్వంత రాష్ట్రానికి రూ. 1.18 లక్షల కోట్లతో ప్రాజెక్టులను నిర్మించ తలపెట్టినట్లు ప్రధాని అప్పటికే ప్రకటించారని అంచనా. బిజెపి ఎన్నికల వ్యూహంలో భాగంగా ఆయన ఆ విధమైన ప్రకటనలు చేసారు. అలాగే రాష్ట్రంలో ఉమ్మడి పౌర స్మృతిని 'అమలు చేసేందుకు' ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది. గుజరాత్ మోడల్ విఫలమైందని రుజువు చేసే పరిణామాలు గడచిన ఐదేళ్లలో చోటుచేసుకున్నాయి. గత ఎన్నికల సమయంలో (2017) పటీదార్ ఆందోళన చాలా ఉధృతంగా నడుస్తున్నది.

దీనికి నాయకత్వం వహించిన యువ నేత హార్దిక్ పటేల్‌ను ఆ తరువాత బిజెపి ప్రభుత్వం జైలులో పెట్టింది. జైలు నుండి విడుదలైన తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరాడాయన. కానీ చివరికి ఇప్పుడు ఈ ఎన్నికల్లో కాషాయ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ప్రభుత్వం చెప్పుకుంటున్నప్పటికీ... తక్కువ వేతనాలు, ఇబ్బందికర పని ప్రాంతాలు, ఉద్యోగ అభద్రత...పలు రకాల అపరిష్కృత సమస్యలతో పారిశ్రామిక కార్మికులు సతమతమవుతున్నారు. కోవిడ్ మహమ్మారిని నిరోధించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణ తీరు పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. దళితులు, ఆదివాసీలు, ముస్లింలు కూడా తీవ్రమైన కష్టాలను, వివక్షతను ఎదుర్కొంటున్నారు. ఈ వర్గాలకు చెందిన ప్రజలు ప్రతిపక్ష పార్టీల వైపు ఆకర్షితులవు తున్నారని పరిశీలకులు భావిస్తున్నారు. పట్టణ స్థానిక సంస్థలు అవినీతి, శిక్షల లేమితో పని చేస్తున్నాయన డానికి మోర్బీ వంతెన విషాదం ఒక సూచన. ప్రజలు రాష్ట్రం లోని పాలక పార్టీ పట్ల బాగా ఆగ్రహంతో ఉన్నారు. తీవ్ర అసంతృప్తితో ఉన్న వివిధ స్రవంతులకు చెందిన ప్రజలు ఒక ప్రత్యామ్నాయం కోసం అన్వేషిస్తున్నారు.

# కథల పుస్తకాల బహూకరణ

**జనగామ నవంబర్ 30 (ప్రజామంటలు):** జనగామ మండల నోడల్ ఆఫీసర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుల సమావేశంలో పోలాండ్ లో నివాసం ఉంటున్న సాఫ్ట్ వేర్‌ఉద్యోగి ప్రవాస భారతీయుడు జంగిలి రాంచందర్,



ఉదయశ్రీ పిల్లలైన రిషి సాత్విక్, రేవంత్ సుధిత్ లు పుట్టినరోజు సందర్భంగా 100 కథల పుస్తకాలను వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మాతృభూమిపై ఉన్న మమకారంతో పాఠశాలలకు పుస్తకాలను అందజేసిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు స్వర్గం ప్రకాశం, వంగాల రాజేందర్, వలబోజు క్రిష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు చల్లా అరుణ, సుశీల, జయశ్రీ, వీరనర్సయ్య, దివాకర్ రెడ్డి, చక్రాధర్, సుధాకర్, సత్యనారాయణ, రాజా రవీందర్ రెడ్డి, నాగరాజు క్రిష్ణంరాజు, వృకోధర్ పాల్గొన్నారు.

### ఎస్.ఎఫ్.ఐ. అఖిల భారత

# మహాసభలను జయప్రదం చేయండి

**జనగామ నవంబర్ 30 (ప్రజామంటలు):** భారత విద్యార్థి ఫెడరేషన్ అఖిలభారత మహాసభలు తెలంగాణలోని ఉస్మానియా యూనివర్సిటీ గడ్డపై డిసెంబర్ 13 నుండి 16 వరకు జరుగనున్న మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా




కార్యదర్శి ధర్మభిక్షం గాయత్రి డిగ్రీ కళాశాల లో కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. వికాస్ ఫార్మసీ కళాశాలలో నూతన విద్యా విధానం రద్దు చేయాలని సెమినార్ పాల్గొని మాట్లాడారు. దేశంలోనే విద్యారంగ సమస్యల మీద రాజిలేని పోరాటాలు చేస్తూ, దేశంలో ప్రతి ఒక్క విద్యార్థికి సమాన విద్య అందించాలని, శాస్త్రీయ విద్యా విధానం కోసం అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అమలు చేయాలని, సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సందీప్, నాయకులు యాకు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఉ.11 గం. దాటినా రాని వైద్య సిబ్బంది

**తరిగొప్పుల నవంబర్ 30 (ప్రజామంటలు):** ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారులు సమయ పాలన పాటించడం లేదని, ప్రజలు వాపోతున్నారు.



బుధవారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులు వైద్యాధికారి లేకపోవడంతో పడిగాపులు గాచారు. ఉదయం11 గంటలు దాటినా కూడా వైద్య సిబ్బంది రాకపోవడంతో అవస్థలు పడ్డారు. సకాలంలో వైద్యులు లేకపోవడంతో రోగులు వెనుదిరిగినారు. మండల కేంద్రములో వైద్య అధికారుల తీరు నిమ్మకు నీరెత్తినట్టుగా ఉందని, పర్యవేక్షణ లోపించిందని పలువురు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను అంతంత మాత్రంగా వైద్యం అందిస్తున్నారు. ప్రభుత్వ వైద్యం అందించడంలో అధికారుల మొండివైఖరి, నిర్లక్ష్యాన్ని ప్రజలు ఘాటుగా ఎత్తి చుపుతున్నారు. వైద్యాధికారులు మరియు సిబ్బంది సమయ పాలన పాటించే విదంగా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు

**జనగామ నవంబర్ 30 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వ ఆర్.బి.ఎస్.కే. (రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం) లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మక%శీ%చ, జనగామలో విద్యార్థులకు డాక్టర్ రజిని ఆరోగ్య పరిరక్షణపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మహమ్మద్ అఫ్జల్ అధ్యక్షత వహించి ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని వివరిస్తూ, విద్యార్థులు కేవలం విద్యనే కాకుండా క్రమశిక్షణను, ఆరోగ్య సూత్రాలను కూడా పాటించాలని పేర్కొన్నారు. డాక్టర్ రజిని మాట్లాడుతూ విద్యార్థులు నిత్యజీవితంలో




అలవర్చుకొనవలసిన అలవాట్లను ప్రబోధించారు. ఉదయం త్వరగా లేవాలని, బ్రేక్ ఫాస్ట్ కు ముందు గోరువెచ్చని నీళ్లు తాగాలని, ప్రాణాయామం అలవర్చుకోవాలని, బ్రేక్ ఫాస్ట్ లో చిరుధాన్యాలను నానబెట్టి తినాలని, ఆకుకూరలు కూరగాయలు ఆహారంలో ఎక్కువగా తీసుకోవాలని, సీజనల్గా లభించే పండ్లను తప్పకుండా తీసుకోవాలని, 8 గంటల లోపే రాత్రి భోజనం ముగించాలని, పెరుగును ఉదయం, పగలు మాత్రమే తీసుకోవాలి అని, పాలు రాత్రిపూట తీసుకోవాలని అనేక ఆరోగ్య సూత్రాలను వివరించారు. తరువాత అమ్మాయిలకి ప్రత్యేక%శీ%గా కౌన్సిలింగ్ నిర్వహించి ఆరోగ్యం విషయంలో పాటించే జాగ్రత్తలు వివరించి, అమ్మాయిలు వ్యక్తపరిచిన అనేక సందేహాలకు సమాధానం ఇచ్చారు. కళాశాల జాతీయ సేవా పథకం మొదటి యూనిట్ పోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ, ప్రీవేన్షన్ ఇస్ బెటర్ దన్ క్యూర్ అనే విషయాలను సమాజానికి తెలిసే విదంగా ఊరు, వాడాలలో అవగాహనా కల్పించాలని కోరారు. ఈ ఆరోగ్య కార్యక్రమం కళాశాల రెండో యూనిట్ పోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవిప్రసాద్, మెడికల్ ఆఫీసర్ ప్రసాద్ అధ్యర్యంలో నిర్వహించారు.

# ఓట్ల కోసమే యావర్ రోడ్డు విస్తరణ జపం

### పెరుగుతున్న ట్రాఫిక్ - ప్రమాదాలు

### పట్టించుకోని పాలకులు

### బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ముదుగంటి రవీందర్ రెడ్డి

**జగిత్యాల నవంబర్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల లోని యావర్ రోడ్డు విస్తరణ పనులపై ఎవరికి చిత్తశుద్ధి లేదని కేవలం ఎన్నికల్లో ఓట్ల కోసం చేసే జపంగా మార్చేశారని బిజెపి నియోజక వర్గ ఇంచార్జ్ ముదుగంటి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముదుగంటి రవీందర్ రెడ్డి మాట్లాడారు. జగిత్యాల మునిసిపాలిటీ 1952 లో ఏర్పాటై శరవేగంగా అభివృద్ధి చెందుతూ గ్రేడ్ 3 మునిసిపల్ నుంచి గ్రేడ్ 1 గా ఎదిగిందన్నారు. అయినా ఏండ్ల నుంచి యావర్ రోడ్డు విస్తరణ కేవలం మాటలకే పరిమితమైందన్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అధికారంలోకి వస్తే విస్తరణ చేస్తామని ప్రకటిస్తూ దశాబ్దాలుగా ప్రజలను వంచిస్తూ వస్తున్నారన్నారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి జిల్లాల విస్తరణలో జగిత్యాల జిల్లాగా మారిందన్నారు. అదే తరహాలో రోజు రోజుకు జగిత్యాల జిల్లా కు వచ్చే వారితో పట్టణ రోడ్లపై ఒత్తిడి పెరిగి ట్రాఫిక్ ఇబ్బందులు పెరుగుతున్నా యన్నారు. అలాగే ప్రమాదాలు పెరుగుతున్నాయని ప్రధానంగా యావర్ రోడ్డు పై ఒత్తిడి పెరుగుతోందన్నారు. 1989 లోని మాస్టర్ ప్లాన్ లోనే యావర్ రోడ్డు విస్తరణపై క్లారిటీ ఉందని, ఆనాటి నుంచి నేటివరకు పాలకులు యావర్ రోడ్డు విస్తరణ పనులను చేపట్టడమే మానేశారన్నారు. యావర్ రోడ్డును వంద ఫీట్ల విస్తరణ తో కేవలం 212 మందికి నష్టం వాటిల్లుతుందని ముదుగంటి రవీందర్ రెడ్డి చెప్పారు. ఇందులో చాలామందికి పాక్షికంగా నష్టం జరుగుతుండగా కేవలం 20 నుంచి 25 మందికి పూర్తిగా నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. యావర్ రోడ్డులో ముఖ్యమైన సెంటర్లు ఉన్నాయని చెప్పారు. పాలకులు ప్రభుత్వ కార్యాలయాల్లోని గోడలను మాత్రమే వెనక్కు జరిపి యావర్ రోడ్డు విస్తరణను మానేశారన్నారు. గత ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే యావర్ రోడ్డు విస్తరణ చేపడతామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రకటించాడని అలాగే 2017 నవంబర్ నెలలో జగిత్యాలకు వచ్చిన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ కూడా హామీ ఇచ్చారని ఇప్పటికీ విస్తరణ పనుల జాడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ సుందరికరణ పేరిట లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని యావర్ రోడ్డు విస్తరణ ఆవశ్యకతను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని



ముదుగంటి రవీందర్ రెడ్డి కోరారు. ప్రతి చిన్న విషయానికి స్పందించే నేపథ్యం ఉన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇటీవలే బండి సంజయ్ అంశంలో స్పందించారని అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కోరుతున్నానని యావర్ రోడ్డు విస్తరణ పనులను ఎన్నికల వాగ్దానంగా మార్చకుండా విస్తరణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించాలని మళ్ళీ ఎన్నికలు దగ్గరకొస్తున్నాయని యావర్ రోడ్డు ను ఎన్నికల వాగ్దానంగా మిగల్చరాదని ముదుగంటి రవీందర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఏ.సి.ఎస్ రాజు. చీటి చంద్రశేఖర్ రావు,గుర్రం రాము, మాడిశెట్టి మల్లేశం, లక్ష్మారెడ్డి, ఇత్తడి రాజారెడ్డి, మొర్రి విజయ్, గోగికారి మహేందర్, పోరండ్ల బిక్షపతి, బిట్టు. మారుతి. నిఘాబాబు, కూర్మచలం సతీష్, గట్టుపల్లి జ్ఞానేశ్వర్, కాసారపు శ్రీనివాస్, గోపురం సాయి, నాగరాజు, కోల రాజ్ కుమార్, తరాల మహేష్ చుక్క అశోక్, ఎక్కల్ దేవ్ చిన్న మల్లేష్. బొమ్మిశెట్టి ప్రవీణ్, శంకర్, పిట్టల రాకేష్, గాజోజీ సంతోష్, అనిల్ బస నాగేంద్ర తదితరులు ఉన్నారు.

# దత్త నవరాత్రులు ఘనంగా ప్రారంభం

### (రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి నవంబర్ 30 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలో దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమైనాయి. సనాతన సాంప్రదాయాల సిరియై, గోదావరి తీరంలో వెలసిన శ్రీ దత్తాత్రేయ దేవాలయం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. త్రిమూర్తుల స్వరూపుడు, త్రిముఖ దేవుడు అయిన దత్తాత్రేయ దివ్య మంగళ పాలరాతి విగ్రహం కలిగి మిగుల మనో ష్ఠమయిన ప్రాచీన ఆలయం ఇది. కృత, త్రేతాది.. యుగాల్లో విష్ణుమూర్తి రాక్షస సంహారార్థం భువిపై అవ తరించారు. కలియుగంలో మానవ జాతికి అజ్ఞానమే కరవు. అటువంటి అజ్ఞానాన్ని రూపుమాపి, మానవ జాతిని ఉద్ధరించేందుకు భగవంతుడు కలియుగంలో గురువు రూపంలో అవతరించాడు. 'గుకాలో అంధకారస్య, రుకారో తన్నిరోధకః ఆజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞాన జ్యోతులను వెలిగించేవాడు గురువు అలాంటి గురు స్వరూపానికి మూలం దత్తాత్రేయుడు. ఆస్తిక ప్రపంచంలో ప్రత్యేక స్థానం కలిగిన ప్రాచీన పుణ్యతీర్థమైన ధర్మపురి క్షేత్రంలో గోదావరి తీరంలో వెలసి, విదర్భ రాజుకు, దత్తాత్రేయ మహర్షి ధర్మమార్గాన్ని ఉపదేశించిన చారిత్రాత్మక స్థలంగా వాసి కెక్కిన శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో ఘనంగా దత్త నవరాత్రి వేడుకలను నిర్వహించడం అనాదిగా అనవాయితీ. మార్గశిర శుక్ల పక్షంలో మార్గశిర సప్తమి నుండి పౌర్ణమి వరకు నవరాత్రుల కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దేవాలయ వంశ పారంపర్య అర్చకులు ద్వారం నిరంజన్ శర్మ, ఆత్రేయ శర్మ, కషోజ్జల శేఖర్ శర్మ, బల్యపెల్లి ప్రసాద్ శర్మ, నారంభట్ల ప్రశాంత్ శర్మ, తాడూరి బలరామ శర్మలు ప్రత్యేక అర్చనలు, ప్రత్యేక నవరాత్రి ప్రారంభ పూజాదికాలు నిర్వహిం చారు.

**రామలింగేశ్వరాలయంలో దత్త నవరాత్రులు:**

శ్రీరామలింగేశ్వర ఆలయంలో రొట్టె వాసుదేవ మూర్తి వంశీయులు, బాలకిష్టయ్య - భాగ్యలక్ష్మి, శ్రీనివాస్ - సరితల కుటుంబీకులచే ప్రతిష్ఠిత దత్తాత్రేయుని నవరాత్రి ఉత్సవ వేడుకలను బుధ వారం దేవస్థానం ఆధ్వర్యంలో ప్రారంభించారు. దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలలో బాగంగా మొదటి రోజు



దత్తాత్రేయ స్వామి వారికి కలషపూజ , రుద్రాబిషేకం, పురుషసూక్తం, లక్షీసూక్తంలతో అబిషేకం హరతి మంత్రపుష్పం కార్యక్రమంలు నిర్వహించారు. దేవస్థానం వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, అర్చకులు విశ్వనాథ శర్మ , సాయికుమార్ , పునరుద్దరణ కమిటి సభ్యులు గునిశెట్టి రవీందర్ , సంగెం సురేష్ , గందె పద్మ శ్రీనివాస్, వీరవేణి కొమురయ్య, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ప్రమాద బీమా చేసుకోవాలి

### తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ శోభ

**చిగురుమామిడి నవంబర్ 30 (ప్రజామంటలు):** ప్రతి ఒకరు అభివృద్ధి చెందుతూ బ్యాంకు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి అని చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన భవనం లోకి మార్చగా బుధవారం బ్రాంచ్ ప్రారంభించిన టీజీబి చైర్మన్ శోభ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ శోభ మాట్లాడుతూ.... గ్రామాల్లో బ్యాంకులు అభివృద్ధి చెందుతేనే గ్రామాన్ని అభివృద్ధి చెందుతాయని ప్రతి ఒక్కరు లోన్లు తీసుకుని సక్రమంగా కట్టాలని తెలిపారు. ముఖ్యంగా మహిళా సంఘాలకు అనేక లోన్లు ప్రభుత్వం అందజేస్తుందని నిర్ణీత సమయంలో కట్టాలని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి అభివృద్ధికి బ్యాంకు లోన్లు ఇస్తుందని ప్రతి ఒక్కరు బ్యాంకు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. అనంతరం మహిళా సంఘాలకు చెక్కులను అందజేశారు. గ్రామస్తులను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ భూమిపై క్రాప్ లోన్ తో పాటు మాటికేజ్ లోన్లు అలాగే బిజినెస్ షాప్ లోన్లు హౌసింగ్ లోన్లు బ్యాంకు నుండి ఇవ్వబడును తొలిసారిగా ఇందుర్తి గ్రామానికి రావడంతో ప్రజాప్రతినిధులు అధికారులు మహిళా సంఘాల సభ్యులు చైర్మన్ శోభాను శాలువా మెమో%శీ%టోతో ఘనంగా సన్మానించారు. అనంతరం లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డిని బిల్డింగ్ ఓనర్స్ పాత పుల్లూరి రాజు మాజీ సర్పంచ్ ను కొత్త బుర్ర సురేందర్ లను శాలువాతో ఘనంగా చైర్మన్ తో పాటు బ్యాంకు మేనేజర్ సన్మానించారు. ఈ బ్యాంకు రెండు జిల్లాల సరిహద్దు లో ఇందుర్తి బ్రాంచ్ ఉంటుందన్న సిద్దిపేట జిల్లాలోని కోహెడ మండలం కొన్ని గ్రామాలు కరీంనగర్ జిల్లాలోని చిగురుమామిడి మండలంలోని కొన్ని గ్రామాలు ఈ బ్రాంచ్ పరిధిలోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జిల్లా రీజినల్ మేనేజర్ లక్ష్మణరావు డిపిఎం ఎస్వీ రమణయ్య స్థానిక సర్పంచ్ అంది స్వరూప ఎంపీటీసీ అంద స్వప్న గాగిరెడ్డిపల్లె సర్పంచ్ సన్నిల వెంకటేశం ఓగులాపూర్ సర్పంచ్ బోయిన్ శ్రీనివాస్ నారాయణపూర్ సర్పంచ్ బొల్లి కనకయ్య లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాధ రఘునాథ్ రెడ్డి





చిగురుమామిడి ఏపీఎం మట్టల సంపత్ కోహెడ ఎపిఎం బి. తిరుపతి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఆశిష్ గోలే ఫీల్డ్ ఆఫీసర్ పోతన చారి అకౌంటెంట్ రమేష్ క్యాషియర్ రవిబాబు బ్యాంక్ సిబ్బంది యాదగిరి చుట్టు పక్కల బ్యాంకుల సిబ్బంది సీసీలు వెంకటేశ్వర్లు, సంపత్, సత్యనారాయణ, వెంకట మల్లు, సిఏలు రమాదేవి, శోభ, లక్ష్మి, మహిళా సంఘాల అధ్యక్షులు, వివో సంఘం అధ్యక్షులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.



**డిసెంబర్ 7న జగిత్యాలకు సీఎం కేసిఆర్ రానున్న సందర్భంగా మోతె లో జరిగే బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ డా. చంద్రశేఖర్ గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ డా. బోగ శ్రావణి. పలు నాయకులు, కార్యకర్తలు**

### బ్రహ్మగర్జనపై విద్వత్ సభ

# సిద్ధాంతులతో సమాలోచనలు

**హైదరాబాద్ నవంబర్ 30 (ప్రజామంటలు):** తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శి సలహాదారులతో, పెద్దలు



తెలంగాణ విద్వత్ సభ పంచాంగ సిద్ధాంతులు, వేద పండితులు, స్మార్త పండితులు, ఆత్మీయ మిత్రులందరు హైదరాబాద్ మైలార్దేవ్ పల్లిలో ఏర్పాటు చేసుకొన్న వేదికలో బ్రహ్మ గర్జన గురించి చర్చించుకోవడం జరిగింది. బ్రహ్మ గర్జన విజయవంతం కావడానికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని హాజరయిన ప్రతి బ్రాహ్మణ బంధువు అనడం జరిగింది. అందరు కూడా హర్షం వ్యక్తం చేస్తూ బ్రహ్మ గర్జన విజయవంతం కావడానికి రాష్ట్ర నలుమూలల ఆయా ప్రాంతాలలో ఉన్నటువంటి బ్రాహ్మణ సభ్యులందరిని కదిలిస్తామని ప్రకటించడంపై సమావేశం లో పాల్గొన్న పెద్దలు హర్షం వ్యక్తం చేసారు.

### దళితబంధు పథకంలో

# దళిత వికలాంగులకు 5 శాతం వాటా అమలు చేయాలి

**జనగామ నవంబర్ 30 (ప్రజామంటలు):** దళితబంధు పథకం నిరుపేద దళితుల జీవితాలలో ఆర్థికప్రగతికి దోహద పడుతుందనుకుంటే రాజకీయ జోక్యంతో గులాబీ బందులా మారిందని, ఈ దళితబంధు పథకం ఎంపికలో దళిత వికలాంగుల ప్రస్తావనే మరిచిందని తక్షణమే దళితబందులో నిరుపేద దళిత




వికలాంగులకు 5 శాతం కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎన్పిఆర్డీ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు అధ్యక్షతన జనగామ జిల్లా డిసిపి సీతారాం ఎన్పిఆర్డీ అఖిల భారత 3వ మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ సీతారాం మాట్లాడుతూ సమాజంలో వికలాంగులకు సామాజికన్యాయం, చట్టం దృష్టిలో అందరితో వీరు కూడా సమానమే అని అన్నారు. అన్ని వర్గాలకు కల్పించినట్లే వీరికి సమాన అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ డిసెంబర్ 26న హైదరాబాద్ నగరంలో వికలాంగుల సమస్యలపై భారీ బహిరంగసభ, డిసెంబర్ 27, 28 తేదీలలో అఖిల భారత 3వ మహాసభలు ప్రతినిధులతో ఉంటుందని, ఈ మహాసభలలో వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ పోరాటాల ప్రణాళిక రూపకల్పన రూపొందిస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున వికలాంగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల కార్యదర్శి ఇట్టబోయిన మధు, బచ్చన్నపేట మండల కార్యదర్శి కొత్తపల్లి రమేష్, మండల నాయకులు బండ్రు శ్రీశైలం, రావుల శ్రీనివాస్, గుర్రం రమేష్, ఎం.డి. అన్వర్, నిడిగొండ లక్ష్మి పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్

# వినోద్ కుమార్ కు వినతి పత్రం

**సైదాపూర్ నవంబర్ 30 (ప్రజామంటలు):** గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ బోయిన్ పల్లి వినోద్ కుమార్ ను కలవడం జరిగింది.



సైదాపూర్ మండల కేంద్రంలో ఉన్న మూడు తండాలను కలిపి రాయికల్ తండా గ్రామపంచాయతీ చేయడం జరిగింది. రాయికల్ తండా గ్రామపంచాయతీ ఇప్పుడు వరకు అభివృద్ధి నోచుకోవడం లేదు రోడ్డు లేక తండా గిరిజన ప్రజలు మండల కేంద్రానికి విద్య వైద్యం కోసం వెళ్లడానికి కనీస రోడ్డు మార్గం లేకపోవడంతో మరియు వర్షం కాలంలో చాలా ఇబ్బందిగా ఉండడంతో గర్భిణులకు మరియు వైద్యం కోసం అంబులెన్స్ రావాలన్న రోడ్డు పరిస్థితి చాలా ఘోరంగా ఉండటం వల్ల రవాణా సౌకర్యానికి చాలా ఇబ్బంది ఉండడంతో మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు తెలంగాణ ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ గారిని కలిసి మూడు తండాలను రోడ్లు గురించి చెప్పడం జరిగింది. వినోద్ కుమార్ స్పందించి వెంటనే పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు సంబంధిత అధికారులకు లెటర్ పెట్టి తండాకు రోడ్ల వేయిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతోష్ నాయక్ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.



**బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీ గడ్డం వివేక్ జన్మదినం సందర్భంగా ధర్మపురి బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన బీజేపీ పట్టణ అధ్యక్షుడు బెజ్జరపు లవన్, ప్రధాన కార్యదర్శి బాకీ రాజేష్, నరవేని మూర్తి, బీజేయం పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ తదితరులు**

# షర్మిల తెలంగాణ రాజకీయం వెనక ఉన్న పెద్దలెవరో!

రాజకీయాలంటే సవాళ్లు విసురుకోవడం కాదు...ప్రజల పక్షాన నిలదీయడం.. కానీ సమస్యలంటే తమ రాజకీయ పబ్బంకోసం విసిరే సవాళ్లు మాత్రమే అని ప్రస్తుత రాజకీయ నేతలు నిరూపిస్తున్నారు. తెలంగాణ లో కెసిఆర్ రాజకీయం ఎలా వున్నా ఉమ్మడి ఎపిలో కన్నా అద్భుతంగా అభివృద్ధి సాగుతోంది. విడివడ్డ ఎపిలో కనీసం రోడ్ల గుంతలు పూడ్చలేకపోతున్నారు. నిరంతర విద్యుత్ ఇవ్వడం లేదు. సాగునీటి ప్రాజెక్టు లను పూర్తి చేయలేకపోతున్నారు. పోలవరంపై చేతులెత్తేశారు. విశాఖ ఉక్కును కేంద్రానికి వదిలేశారు. ఆదాని,అంబానీలకు కొమ్ముకాస్తున్నారు. గంగవరం పోర్టు మాయమయ్యింది. రాజధాని ఆగమయ్యింది. నిలదీస్తే కేసులు పెడుతున్నారు. ఆందోళనలను చేయనీయడం లేదు. కనీసం పాదయాత్రను చేయడం కూడా నేరంగా మారింది. మూడు రాజధానులంటూ మూడున్నరేళ్లుగా రాజధాని లేని రాష్ట్రంగా మిగిలింది. అప్పులు చేసి..నగదు బదిలీ పేరుతో అభివృద్ధి మంత్రం జపిస్తున్నారు. సిఐడి కేసులు పెట్టి రాత్రికిరాత్రే చావగొడుతున్నారు. ఇదంతా మన కళ్లముందు కనిపిస్తున్న దృశ్యాలు. కానీ వాటిపై ఆందోళనలు చేయని చెల్లెమ్మ వైఎస్ షర్మిలకు తెలంగాణలోనే ఎందుకు సమస్యలు కనిపిస్తున్నాయి. ఎపిలో ఎందుకు వీటిని సమస్యలుగా చూడడం లేదు. అక్కడ ఎందుకు జకీయం చేయడం లేదన్నదే ప్రశ్న. అక్కడ అన్నను ఎందుకు నిలదీయడం లేదన్నది కావాలి. అక్కడి ప్రజలు ప్రజలు కారా అన్నది అడగాలి. కేవలం తెలంగాణలోనే ఎందుకు రాజకీయం చేయాలనుకుంటున్నారు. తల్లీకూతుళ్లు తెలంగాణలో ఎందుకు పార్టీ పెట్టి ఇక్కడే రాజకీయం చేస్తున్నారు.. ఎందుకు రాజన్న రాజ్యం అంటూ పాదయాత్ర చేస్తున్నారు. ఎందుకు కెసిఆర్‌ను టార్గెట్ చేస్తున్నారు.. ఎందుకు తెలంగాణపై అంత ప్రేమ చూపిస్తున్నారు. ఇవన్నీ సామాన్యులను తొలిచే ప్రశ్నలు. అన్న అక్కడ రాజకీయం సరిగా చేస్తున్నారని అనుకుంటే అక్కడే ఉండి అక్కడి ప్రజల సమస్య లను పరిష్కరించ వచ్చు.. బాబాయ్ హత్య కేసులో ఎందుకు తాత్సారం చేస్తున్నారో నిలదీయవచ్చు. ధాన్యం సేకరణ ఎందుకు సజావుగా సాగడం లేదో నిలదీయవచ్చు. ఇక్కడ చేస్తున్న నినాదాలనే అక్కడా చేయవచ్చు. కానీ ప్రగతిభవన్‌లోకి వస్తాం.. ఫాంహౌస్‌లోకి వస్తాం.. మీ సంగతి చూస్తాం.. అంటూ సీఎం కేసీఆర్‌ను తరచూ హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ఎత్తిచూపితే కేసు పెడతారా? అని సీఎం కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నారు. నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇచ్చారా? దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేశారా? నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారా? రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందిచారా? అని ప్రశ్నిస్తున్నారు. ఇవన్నీ మంత్రదండంతో వచ్చేవి కావని గుర్తించాలి. అలా కాకుండా ..యాగీ చేయాలన్న ధోరణి మంచిది కాదు. తెలంగాణ ప్రజలకు షర్మిల చేసిన



త్యాగాలు ఏమిటో తెలియాలి. ఆమె ఎందుకు ఇక్కడే రాజకీయ పార్టీ పెట్టారో తెలియాలి. ఇవన్నీ అడిగితే కేసు పెడతారా.. పాదయాత్రను అడ్డుకుంటారా...అని ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యలను తన అన్న వైఎస్ జగన్‌ను అడగాలి. తన పాదయాత్రలో ఈ అంశాలను కూడా ఎందుకు జోడించడం లేదో చెప్పాలి. ఎపి గురించి కాకుండా తెలంగాణపైనే ఎందుకు వల్లమాలిన ప్రేమ ఉందో చెప్పాలి. అయితే సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడంలో తప్పులేదు. సమస్యలపై ప్రజల పక్షాలన ఎవరైనా కొట్లాడాల్సిందే. ప్రభుత్వాల తప్పులను నిలదీయాల్సిందే. ఎపిలో విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రాన్ని జగన్ ఎందుకు నిలదీయడం లేదో కూడా షర్మిలమ్మ అడగాలి. విభజన సమస్యలపైనా నిలదీ యాలి. వివిధ హామీలు, ఉద్యోగాలు, నీటి పంపకాలపైనా కేంద్రాన్ని అన్ని పార్టీలు విమర్శిస్తున్నాయి. ఇది ప్రజాస్వామ్యంలో అవసరమే. అయితే రాష్ట్రంలోని సమస్యలపై కేంద్రం ఇచ్చిన హామీల గురించి కేంద్రాన్ని కూడా ప్రశ్నిస్తే మంచిది. ఇవన్నీ చేయడం లేదంటే దీని వెనక ఏదో మతలబు ఉంది. ఎపిలో అధికారం చేపట్టిన అన్నకు తోడు తెలంగాణలో ఆస్తులను రక్షించుకునే క్రమంలోనే ఇక్కడ రాజకీయాలకు దిగారా అన్నది కూడా అనుమానంగానే ఉంది. ఇదంతా జగన్ కనుసన్నల్లోనే జరుగుతుందని కూడా అనుమా నించాలి. జగన్‌తో విభేదించినట్లుగా నటించ డం ఎంతవరకు సబబు. ఒకవేళ విభేదిస్తే అక్కడే తేల్చుకోవాలి. అక్కడ తేల్చుకోకుండా ఇక్కడే ఎందుకు రాజకకీయం అంటే అందులో తప్పకుండా ఏదో గూడుపుఠాణి ఉంటుంది. అది బయటకు రావాల్సి ఉంది. ప్రజలు కూడా ఎక్కడిక్కడ నిలదీయాల్సి ఉంది. అమె ఇక్కడే రాజకీయం చేయడం వెనక ఉన్న పెద్దలగుట్టు బయటపడాలి. షర్మిల చలో ప్రగతిభవన్‌ను అడ్డుకుంటే బిజెపి నేతలు ఎందుకు స్పందించారు. కాంగ్రెస్ నేతలు కూడా ఎందుకు ఉలిక్కి పడ్డారన్నది కూడా ముఖ్యమే. ఆడవాళ్లు రాజకీయం చేయరాదా అని ప్రశ్నించిన వారు..అమరావతి మహిళా రైతులను చితక బాదితే ఎందుకు స్పందించలేదో చెప్పాలి. నిజానికి నర్సంపేటలో సోమవారం ఆమె పాదయాత్ర నిర్వహిం చినప్పుడు తెరాసకు చెందిన స్థానిక ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌పై ఆమె అనుచిత వ్యాఖ్యలు చేశారు. దాంతో ఆమె పాదయాత్రను తెరాస కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పాదయాత్రను నిలిపి వేయాలని నర్సంపేట ఏసిపి సంపత్ రావు ఆమెను కోరినప్పుడు అందుకామె నిరాకరించారు. ఆ తర్వాత శంకరం తండా సమీపంలో షర్మిల కార్వాన్‌పై కొందరు వ్యక్తులు పెట్రోలు పోసి నిప్పంటించారు. ఇన్నోవా వాహనం అద్దాలు పగలగొట్టారు. షర్మిలను తర్వాత హైదరాబాద్ తరలించారు.

సోమవారం జరిగిన పరిణామాలకు నిరసనగా షర్మిల మంగళవారం ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునిచ్చి కారులో బయలుదేరారు. పంజాగుట్ట పోలీసులు అడ్డుకున్నా ఆమె ఏ మాత్రం తగ్గలేదు. దాంతో క్రేన్ సాయంతో ఆమెను, ఆమె కారును ఎస్‌ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇందులో ఏమీ తప్పులేదు. జగన్ ప్యాలెసు ముందు ఎవరైనా తచ్చాడితేనే అరెస్ట్ చేసినప్పుడు షర్మిలను ప్రగతిభవన్ వెళ్లకుండా అడ్డుకోడంలో తప్పులేదు. మొత్తంగా షర్మిల రాజకీయాల వెనక కుట్రకోణం ఉందనడంలో సందేహం లేదు. అదేంటో బయటపడాల్సి ఉంది.

మరీ ముఖ్యంగా షర్మిల చేస్తున్న రాజకీయాలు తెలంగాణను కించపరిచేలా ఉన్నాయి. డబ్బులు ఉన్నాయి కదా అని మందీమార్బలాన్ని వేసుకుని నడిస్తే ప్రజలు ఆదరించరు. ముందు ఎపిలో సమస్యలపై పోరాడి..అన్నను సరైన దారిలో నడిపంచేలా చూసుకుంటే మంచిది.





## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## సింగడు అద్దంకి వెళ్లాడు

రామాపురం అనే ఊరిలో రంగారావు అనే ఒక వ్యాపారి ఉండేవాడు. అతనికి గ్రామంలో ఒక కిరాణా దుకాణం ఉన్నది. గ్రామంలో అదొక్కటే దుకాణం ఉండటం మూలాన, అధి ఎప్పుడూ రద్దీగా ఉండేది. అందువలన అతడికి సహాయంగా ఒక పనివాణ్ణి పెట్టుకున్నాడు. అతడి పేరు సింగడు. చాలా అమాయకుడు. పోనీ పాపం పని నేర్చుకుంటాడులే, మెల్లగా అలవాటుపడతాడు అని సర్దిచెప్పుకొని పనిలో ఉంచుకున్నాడు. అయితే



ఎప్పుడూ ఏదో తెలివి తక్కువ పనులు చేసేవాడు. కాసేపు కోపం వచ్చిన పోనిలే అమాయకుడు కదా! అని మరల తమాయించుకునేవాడు.

రంగారావు భార్య లలితమ్మ చాలా మఅదు స్వభావి. ఇంటి పనులన్నీ చక్కగా చేసుకుంటుంది. వాళ్ళకు ఒక కూతురు. ఆ పాపకు రెండు సంవత్సరాలు. చిన్నారి పాప చిలిపి పనులతో ఇద్దరూ ఎంతో సంతోషంగా ఉండేవారు. లలితమ్మకు ఇంటి పనుల్లో సహాయం చేయడానికి అప్పుడప్పుడు సింగడ్ని ఇంటికి పంపేవాడు రంగారావు. అలాగే ఒకసారి పనిమీద ఇంటికి వచ్చాడు సింగడు. లలితమ్మకు కొద్దిగా జ్వరంగా ఉండటంతో పెరట్లోని చెట్లకు నీళ్ళు పొయ్యమని చెప్పింది. 'ఒరేయ్ సింగడూ! ఏ పని చేసినా అయోమయంగా చేస్తావు. చెట్లకు నీళ్ళు సరిగ్గా పొయ్యరా ... వెళ్ళు బాగా తడిచేదాకా పొయ్యి' అని హెచ్చరించింది. అలాగే అమ్మగారూ' చూడండి 'ఎంత బాగా పోస్తానో' అన్నాడు.

కాసేపటి తర్వాత లలితమ్మ పెరట్లోకి వెళ్ళి చూడగా ఆమెకు కళ్ళు తిరిగినంత పనయ్యింది. నీళ్లెమో కాలువలు కట్టి ఉన్నాయి. మొక్కలేమో అన్నీ పీకేసి ఉన్నాయి. ఆమె రాకను గమనించిన సింగడు "అమ్మగారూ! చూడండి మొక్కల వేళ్ళ తడిసేలా నీళ్లు పోశాను. వేళ్లు తడిశాయో లేదోనని పీకి కూడా చూశాను. మొక్కల వేళ్లు చక్కగా తడిశాయి కదూ! అన్నాడు సంతోషంగా మొహం పెట్టి.

లలితమ్మ నెత్తినోరు కొట్టుకుంది. ఈ పనోడితో ఎలా చావాలి? అని విసుక్కుంది. భర్తతో విషయం చెప్పి బాధపడింది. "పోనీలేవే! ఏదో వెర్రివాడు. మన నీడన జీవితం వెళ్లదీస్తున్నాడు. వాడికి వెనకాముందూ ఎవరు లేరు. కాస్త జాగ్రత్తగా చెప్పి పని చేయించుకో" అంటూ రంగారావు భార్యను సముదాయించాడు.

ఒకనాటి రాత్రి భోజనాల అనంతరం భార్యాభర్తలు ఇద్దరూ మాట్లాడుకుంటూ ఉన్నారు. మాటల మధ్యలో రంగారావు రేపు మనం సింగడిని అద్దంకి పంపించాలి అన్నాడు భార్యతో.

అప్పుడే సింగడు మంచి నీళ్లు తాగుదామని వచ్చినప్పుడు కిటికీ దగ్గరకు రాగానే "రేపు సింగడిని అద్దంకి పంపించాలి" అనే యజమాని, మాట వినిపించింది. ఆ మాట వినగానే సింగడికి ఒక ఆలోచన వచ్చింది. ఎప్పుడు ఏ పని చేసినా యజమాని వారి భార్యా తనను తిడుతూ ఉంటారు. ఉత్తవెంగళాయి అని ఎగతాళి చేస్తుంటారు. కాబట్టి ఈ రోజు అనుకోకుండా వీళ్ల మాటలు వినటం వలన రేపు నన్ను అద్దంకి పంపించాలనుకున్న విషయం ముందే తెలిసింది. అందుకే వాళ్ళు చప్పక ముందే నేనాపని పూర్తి చేసి తెలివిగల వాణ్ణినిరూపించుకుంటాను. అప్పుడు వాళ్లే 'నేను వెంగళాయిని కాదు' అని అనుకుంటారు. చెప్పకముందే పని చేసుకుని వచ్చినందుకు పొగడ్తలు కూడా లభిస్తాయి' అనుకున్నాడు. ఇలా ఆలోచించుకున్న సింగడు రాత్రికి రాత్రే అద్దంకి బయలుదేరాడు.

తెల్లవారి ఉదయం రంగారావు కొట్లోకి రాగానే సింగాడు ఎదురుపడ్డాడు. సింగడు కనపడగానే రంగారావుకు వాడికి అద్దంకి పంపిచాలన్న విషయం గుర్తొస్తుంది. " ఒరేయ్ సింగడూ! నీవు అద్దంకి వెళ్లాలిరా! అక్కడి షావుకారుకు..." అంటుండగానే సింగడు ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బవుతూ 'అయ్యా! నేను రాత్రే అద్దంకి వెళ్లచ్చానండి!' అన్నాడు. రంగారావుకేమి అర్థం కాలేదు అదేంట్రా! అన్నాడు. ఇంకా ఆనందపడిపోతు సింగడు ఇలా అన్నాడు.

' మీరు అమ్మగారు రాత్రి మాట్లాడుకున్న మాటలు విన్నానండి. అందుకే రాత్రే అద్దంకి వెళ్లచ్చానండి' రంగారావు ఆశ్చర్యపోతూ ప్రక్కకి తిరిగి చూసి షావుకారుకివ్వాల్సిన సరుకుల మూత అక్కడే ఉండటంతో 'సరుకుల మూత ఇక్కడే ఉంది కదరా! షావుకారుకిచ్చి డబ్బులు తేవాలి కదా! మరి ఆయనకేమిచ్చావు? డబ్బులు ఎంత తెచ్చావు అని ఆశ్చర్యపోతూ అడిగాడు. సింగడు అదే ఉత్సాహంతో 'నాకదేమి తెలియదండి! మీరు నన్ను అద్దంకి పంపిచాలనుకున్నారు. అందుకే నేను అద్దంకి పోయి వచ్చాను అంతే... అన్నాడు.

రంగరావుకు అంతా అర్థమయింది. నిన్నరాత్రి తాము మాట్లాడుకునేటప్పుడు రేపు సింగడిని అద్దంకి పంపిచాలి అనే మాట ఒక్కటే విన్నాడు. తర్వాత తాము మాట్లాడుకున్న విషయాలేమీ వాడు వినలేదు. విని ఉంటే తెలిసేది దుకాణంలోని సరుకుల మూతలను అద్దంకిలోని షావుకారుకిచ్చి వెయ్యి రూపాయలు తీసుకొని రావాలి అన్న విషయం. కానీ మొదటి మాట వినగానే సింగడు అద్దంకి బయల్దేరి వెళ్లిపోయాడు. అద్దంకి వెళ్ళాక ఏం చేయాలో వినలేదు. కాబట్టి పని తెలియలేదు. 'ఓరి వెంగళాయి! ఎంత పని చేశావురా!' అని బుర్ర గోక్కాని. అందుకే నిన్ను వెంగళాయి అనేది అని సింగడిని చూసి అన్నాడు.

చెప్పక ముందే పని చేస్తే యజమాని సంతోషిస్తాడనుకుంటే మరల వెంగళాయి అని మందలిస్తాడేమిటి.. అని సింగడు ఆలోచిస్తూ ఉండిపోయాడు. వాడినలా చూసిన యజమానికి నవ్వు వచ్చింది. సరేలేరా సింగడు అద్దంకి పోనూ పోయ్యాడు రానూ వచ్చాడు అన్నాడు. అలా అది కాలక్రమేణా ఒక సామెతలా మారిపోయింది. పూర్తిగా వినకుండా విషయం తెలుసుకోకుండా ఎవరైనా సగం సగం పనులు చేస్తుంటే వాళ్ళను చూసి 'సింగడు అద్దంకి పోనూ పోయ్యాడు రానూ వచ్చాడు' అంటారు. అద్దంకి వెళ్ళాడు వచ్చాడు కానీ అక్కడ ఏమి పనిచేయలేదు. ఏదో పని లేకుండా అద్దంకి ఎందుకు వెళ్లినట్లు ఊరికే ఎందుకు తిరిగి వచ్చినట్లు అని ఆలోచించే జ్ఞానం సింగడికి లేదు. అందుకే సింగడిని వెంగళాయి అని వాళ్లు పిలిచేది. కాబట్టి పిల్లలూ ఏ విషయమైన పూర్తిగా తెలుసుకోకుండా అర్థం చేసుకోకుండా చేయకూడదు.


– డా.. కందేపి రాణీప్రసాద్.
సిరిసిల్ల

# తెలుగు పత్రికా రంగానికి మార్గ నిర్దేశకుడు నార్ల

## డిసెంబర్ 1.... నార్ల వెంకటేశ్వరరావు జయంతి

నార్ల వెంకటేశ్వరరావు... పరిచయం అక్కర్లేని పేరు. నిర్భయానికి, నిక్కచ్చితత్వానికి, నిబద్ధతకు మారు పేరు. వృత్తి నిబద్దతతో నిర్వహించారు. వృత్తి నిర్వహణ సామాజిక బాధ్యతగా భావించారు. పత్రికా రంగానికి మార్గదర్శకులు, జర్నలిస్టులకు దిశానిర్దేశకులు. ఆయనొక విజ్ఞాన సర్వస్వం. అయన జీవితం సంస్కరణల మయం. రచన ఏది చేసినా, ప్రక్రియ ఏదైనా, ప్రజా చైతన్యమే ఆయన లక్ష్యం. సత్యనారాయణ చాందసాన్ని విమర్శించక మాన లేదు. ఇందిరా గాంధి, ఆమె కుటుంబ వారసత్వ రాజకీయాల్ని ద్వేషించారు. ఆయన వ్యాసాలను నిరక్షరాస్యులు గ్రామాల్లోని రచ్చబండల దగ్గర చదివి వినిపించుకునే వారంటే ఆయనలోని రచనా వ్యాసంగ శక్తి ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు.

ఆంధ్రప్రభ నుంచి వైదొలిగిన సందర్భంలో, నార్ల కోసం కొందరు




లక్ష్య సిద్ధి కోసం ఎన్ని అడ్డం కులు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ముందుకే సాగిన వైనం.

రచయితగా, నాటకకర్తగా, విమర్శ కుడిగా, అనువాదకుడిగా బహు ముఖ పాత్రలు పోషించిన ఆయన జీవిత పర్యంతం హేతుబద్ధమైన ఆలోచనల ద్వారా సామాజిక స్పృహ కల్పించే ప్రయత్నం చేశారు. ఆంగ్ల భాషలోనూ నిష్ణాతులైనా, తెలుగు ప్రజలకు తన రచనలు చేరువ కావాలనే తలంపుతో, తెలుగు పత్రికా రంగాన్ని కావాలనే ఎంచుకున్నారు.

మధ్య ప్రదేశ్ లోని జబల్‌పూర్‌లో డిసెంబర్ 1, 1908 జన్మించిన నార్ల, విద్యాభ్యాసం కృష్ణా జిల్లాలో జరిగింది. వెంకటేశ్వరరావు ఏప్రిల్ 3, 1958 నుండి ఏప్రిల్ 2, 1970 వరకు రెండు పర్యాయాలు రాజ్యసభ సభ్యునిగా పని చేశారు. స్వరాజ్య, జన వాణి, ప్రజా మిత్ర పత్రికలో పని చేసి, ఆంధ్ర ప్రభ, చివరకు ఆంధ్ర జ్యోతి పత్రికలకు ఎడిటర్ గా విధులు నిర్వర్తించారు. విధి నిర్వహణలో ఎన్నడూ అయన రాజీ పడలేదు. ఆయన సంపాద కీయ రచనలు సూటిదనం, గడుసు దనం, వ్యంగ్యం, చమత్కారం, లోకజ్ఞత, సమయజ్ఞత కల గలిపి ఉండేవి. పండితునికి, పామరునికి తెలుగు భాష అర్థమయ్యే రీతిలో నార్ల సంపాదకీయాలు, రచనలు చేశారు.

"వాస్తవమ్ము నార్లవారి మాట" మకుటంతో ఆటవెలదులు రచించారు. "నవయుగాల బాట నార్ల మాట" మకుటంతో 700కు పైగా సందేశాత్మక పద్యాలు రాశారు. 16 ఏకాంకికల సంపుటి వెలువరించారు. నార్ల సొంత గ్రంథాలయంలో 20,000 పుస్తకాలు ఉండేవట అంటే మాటలు కాదు. సంపాదకుడు అనే మాటను అయన అంగీకరించ లేదు. ఆమోదించ లేదు. ఎడిటర్ అనే పదాన్నే వాడే వారు.

నార్ల... టంగుటూరి ప్రకాశం, నీలం సంజీవరెడ్డి, , కాసు బ్రహ్మానంద రెడ్డి, ఎన్.జి. రంగా ఎవరినీ వదల లేదు. కవి సామ్రాట్ విశ్వనాథ

ముఖ్యులు కలిసి ఆంధ్ర జ్యోతి పత్రిక ప్రారంభించారంటే ఆయన గొప్పతనం స్పష్టం అవుతున్నది. గోరాశాస్త్రి మాటల్లో చెప్పాలంటే 'కేవలం సత్వగుణ ప్రధానంగా, అచ్చ తెలుగులో చప్పచప్పగా ఉన్న పత్రికా రచనలో వాడినీ, వేడినీ సృష్టించి, తెలుగు నుడికారంలో ఎంత 'కారం' ఉందో తెలియజెప్పిన వాడు' నార్ల.

"యొక్కలతో తెలుగుభాష డొక్క పొడవొద్దు...ఎంత గొప్ప వాడైనా వస్తాడే కాని విచ్చేయడు...
సంపాదకుడు అనొద్దు ఎడిటర్ అనండి...బడు వాడేవాడు బడుద్దాయి. అంటూ పత్రికా భాష ఎలా ఉండాలో దిద్దుబాటు చర్యలు చేపట్టారు.
ఫిబ్రవరి 16, 1985న ఈ లోకాన్ని వీడి వెళ్లిన నార్ల తెలుగు సాహిత్య, పత్రికా రంగాలలో చెరగని ముద్ర వేసి వెళ్లారు."ఎడిటరైన వాడు
బిడియము చూపుచో ధాటి
తగ్గు వృత్తి ధర్మమందు,
కడుపుకూటి రాత కక్కుర్తి
రాతరా"
"నిజము కప్పిపుచ్చి నీతిని
విడనాడి స్వామి సేవ సేయు
జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అంటూ విలువలు వీడ వలదని హితవు పలికారు. ప్రస్తుత పరిస్థితులలో ఆయన చేసిన మార్గ నిర్దేశం నేటి జర్నలిస్టులకు నిజంగానే శిరోధార్యం.



–ఆర్కె సంగనభట్ల
9440595494

# 33.47 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు

## - వెల్లడించిన మంత్రి గంగుల కమలాకర్

**హైదరాబాద్,నవంబర్30(ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో వానా కాలం సీజన్‌లో పండిన ధాన్యంలో ఇప్పటివరకు 33.47 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యం విలువ రూ. 6,892 కోట్లు ఉంటుందని వివరించారు. వానాకాలం పంటకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాలలో వరి పంట వేయగా కోటి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తిని అంచనా వేశామని తెలిపారు. వీటిలో కోటి మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం దండుగ కాదు పండుగ అనే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం రైతాంగం సంక్షేమం కోసం పలు నిర్ణయాలు తీసుకుందని అన్నారు. వీటితో పాటు అనేక పథకాలను ప్రకటించి అమలు చేస్తుందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఐ.కె.పీ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, డీసీఎంఎస్, జీసీసీ, హాకాల ద్వారా గ్రామాలలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారి నుంచి ప్రతేక్యంగా కొనుగోలు చేస్తున్నదని అన్నారు. భారత దేశం లో తెలంగాణ రాష్ట్రం మినహా ఏ రాష్ట్రం కూడా రైతులు పండించిన వరి ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం లేదని, ధాన్యం కొనుగోలు చేసిన అనంతరం రైతుల ఖాతాలకు నేరుగా నిధులను జమ చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రూపాయికి కిలో, వ్యక్తికి ఆరు కేజీల చొప్పున రేషన్ బియ్యం పంపిణి చేస్తున్నామని తెలిపారు.

# తెలంగాణ గడ్డమీది నుంచి బిసిల పోరాటం

## బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

**హైదరాబాద్,నవంబర్30(ప్రజామంటలు):** తెలంగాణ గడ్డ నుంచి బీసీల ధర్మపోరాటం ప్రారంభమైందని బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. జాతీయ బీసీ దళ్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వకుళాభరణం కృష్ణమోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అన్నారు. 56శాతం ఉన్నా.. బీసీ మంత్రిత్వశాఖ లేకపోవడం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ నేతృత్వంలో 2004లో అప్పటి ప్రధానిని కలిసి బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని కోరామని, కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందన్నారు. నేటి బీజేపీ కనీసం ఆ డిమాండ్‌ను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

బీసీలను మరింత అణగతొక్కెందుకు కుట్రలు చేస్తుందని, 45లక్షల కోట్ల బ్జడెట్‌లో బీసీలకు రూ.900కోట్లనే కేటాయించేది అని ప్రశ్నించారు. బీసీ కులాలు ఎట్లా ఉన్నాయ్..? ఎలా బతుకుతున్నరు.. విద్యా, రాజకీయ రంగంలో వారి స్థానం ఏమిటి? అని తెలిస్తేనే బీసీలకు ఏం చేయాలనేది తెలుస్తుందన్నారు.

## భారత ఒలంపిక్ కమిటీ అధ్యక్షురాలిగా తొలి మహిళ

# పరిపాలనా పీఠంపై పరుగుల రాణి పి.టి.ఉష

(శ్రీ నర్సన్)

భారత ప్రఖ్యాత అథ్లెటీషియన్ ట్రాక్ అండ్ ఫీల్డ్ రాణి అయినా పి టి ఉష భారత ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా ఎంపికయ్యారు. భారతదేశ క్రీడా చరిత్రలో భారత ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన తొలి మహిళ పిటి ఉష. క్రీడారంగం కు సంబంధించి అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ కీర్తిని ఇనుమడింప చేసిన పరుగుల రాణి పిటి ఉష. కేరళలో ఈమెను పయ్యోలి ఎక్స్ప్రెస్ గా పిలిచేవారు.

కేరళకు చెందిన పి.టి.ఉషకు ప్రస్తుతం 58 సంవత్సరాలు. స్థలం కోజికోడ్ జిల్లా. ఆమె పూర్తి పేరు పిల్లవాళ్ళు కాండిటెక్క పరంబాల్ ఉష. 1978లో 12 ఏళ్ల వయసులోనే ఉషా క్రీడారంగంలో ప్రవేశించారు. కోచ్ ఓఎం నెంబర్ 1978లో కేరళలో జరిగిన క్రీడా పోటీల్లో ఆమె పాల్గొని దాదాపు 14 పథకాలు సాధించారు. పి టి ఉష కోచ్ పేరు నంబియార్. దీంతో ఆమె ఒక్కసారిగా దేశ స్థాయిలో క్రీడాకారిణిగా, మెరిసిపోగా ప్రతిభ దేశమంతా తెలిసింది.

ఆ తర్వాత అథ్లెటిక్స్ ట్రాక్ అండ్ ఫీల్డ్ పరుగుల పోటీల్లో, ఆమె భారతదేశం తరపున దేశంలో పాల్గొని, 100 మీటర్లు, 200 మీటర్లు, 60 మీటర్ల హర్డిల్స్, నాలుగు 100 మీటర్ల రిలే పోటీల్లో పాల్గొని, ఎన్నో పథకాలు సాధించారు. గాలి కంటే వేగంగా మైదానాలను వెనక్కి నెట్టేస్తూ, పరిగెత్తే క్రీడాకారిణి పి.టి.ఉషను చూసి,వీక్షకులు నివ్వెర పోయేవారు.

ఒలంపిక్ పోటీల్లో మరియు ఆసియా క్రీడల్లో ఎన్నో అంతర్జాతీయ క్రీడల్లో ఆమె ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్ లో పాల్గొని దాదాపు 102 జాతీయ అంతర్జాతీయ మెడల్స్ ను సాధించారు. ఆసియన్ చాంపియన్షిప్లో 13 గోల్డ్ మెడల్స్ తో పాటు మొత్తం 33 అంతర్జాతీయ మెడల్స్. మాస్కో ఒలంపిక్స్ లో 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం త్రుటిలో ఆమె చేజారింది. అంతర్జాతీయ స్థాయిలో జరిగిన భారతదేశ టీంకు ఆమె నాయకత్వం వహించారు.



ఆమె ప్రతిభ కారణంగా భారతదేశం ఆమెకు అర్జున అవార్డుతో పాటు, 1984లో ఆమెకు భారతదేశ ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ఇచ్చి, సత్కరించింది. . ఇలా క్రీడారంగంలో మరియు క్రీడా మైదానంలో మెరుగు మెరుపు దాన్ని ప్రదర్శించి క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చిన పరుగుల రాణి పి.టి ఉష వార్త ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా ఎన్నికై తొలిసారిగా క్రీడారంగా పరిపాలన విభాగంలోకి అడుగుపెట్టారు.

ఆమె క్రీడా మైదానంలో ఆడుతున్నప్పుడు కేరళ తో పాటు భారతదేశంలో క్రీడాకారులు మనస్ఫూర్తిగా స్ఫూర్తి పొందే వారు. పరుగు పందాలలో మిల్కా సింగ్ ఉన్నంత ప్రఖ్యాతులు పి.టి ఉష సొంత మయ్యాయి. భారత ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా నాయకత్వంలో ఎందరో మంది క్రీడాకారులు ముఖ్యంగా అథ్లెటిక్స్ కు సంబంధించిన ట్రాక్ అండ్ ఫీల్డ్ క్రీడాకారులు మరింత మంధిని తయారుచేస్తారని ఆశిద్దాం. క్రీడారంగం అంతర్జాతీయ స్థాయిలో జాతీయస్థాయిలో ప్రతిష్టను పెంచుకునే అవకాశం ఉంది. ఆమె శాశ్వతంగా పరుగుల చరిత్రలో చిరస్థాయిగా ఉండిపోతారు.

# తెలంగాణపై విషం చిమ్ముతున్న షర్మిల

- తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని అడ్డగోలు సంపాదన
- తెలంగాణకు వ్యతిరేకంగా జగన్ పార్లమెంటులో ప్లకార్డుల ప్రదర్శన
- అన్నీ మరచి ఇవాళ తెలంగాణ సిఎం కెసిఆర్‌పై విమర్శలు
- మరోమారు దోచుకోవడానికి వస్తున్న సీమాంధ్రులు
- మీడియా సమావేశంలో మండిపడ్డ బాల్క సుమన్

**హైదరాబాద్,నవంబర్30(ప్రజామంటలు):** ఆంధ్రాప్రాంతం నుంచి వచ్చిన షర్మిల అడ్డ గోలుగా మాట్లాడుతుందని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ మండిపడ్డారు. షర్మిల కుటుంబం తెలంగాణ వ్యతిరేక కుటుంబమన్నారు. రాష్ట్రానికి వ్యతిరేకంగా అనేక వ్యాఖ్యలు చేశారన్నారు. నాడు వైఎస్ నంద్యాలలో హైదరాబాద్‌కు వెళ్లాలంటే వీసా తీసుకొని పోవాలని అన్నారని, గతంలో షర్మిల 'హైదరాబాద్‌లో సీమాంధ్రులు బ్రతకా లంటే పాకిస్థాన్‌లో బతికినట్లు' అనే వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. అవన్నీ మరచి ఇప్పుడు మరోమారు తెలంగాణపైనా, సిఎం కెసిఆర్‌పైనా విషం కక్కుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ఆమరణ దీక్షతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ స్పష్టం చేశారు. టీఆర్ఎస్ ఎల్పీలో బుధవారం



మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో ప్లకార్డులు ప్రదర్శించారని బాల్క సుమన్ తెలిపారు. తెలంగాణ వ్యతిరేక భావజాలాన్ని షర్మిల సందర్భం వచ్చి నప్పుడల్లా బయటపెడుతున్నారని, వైఎస్ సన్నిహితుడు కేవీపీ రామచందర్ రావు తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేకంగా రాజ్యసభలో నిరసన తెలిపారన్నారు. తెలంగాణ వ్యతిరేకులు రాష్ట్రాని ఏం చేస్తారని ప్రశ్నించారు. షర్మిల మాట్లాడే భాష సంస్కార హీనంగా ఉందని, ఆమె మాట్లాడే భాష ఆడబిడ్డ మాట్లాడే విధంగా ఉన్నాయా? అని ప్రశ్నించారు. చెన్నూరులో షర్మిల తనపై వ్యతిరేకంగా మాట్లాడితే.. తాను కార్యకర్తలను సముదాయించినట్లు బాల్క సుమన్ తెలిపారు. వైఎస్ కుటుంబంపై తెలంగాణ ప్రజల్లో కోపం ఉందని, తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని షర్మిల భర్త బ్రదర్ అనిల్ బయ్యారం గనులు కొల్లగొట్టాలని ప్రయత్నం చేశారని ఆరోపించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో అనేక భూ కబ్జాలకు పాల్పడ్డారని, షర్మిల తన భాష మార్చుకోకపోతే ఏమైనా అయితే మాకు సంబంధం లేదన్నారు. అసలు దొంగలు ఎవరో తెలంగాణ ప్రజలకు తెలుసునని, కృష్ణా, గోదావరి నీళ్లను ఆంధ్రాకు తరలించింది ఎవరో తెలుసునని చెప్పారు. షర్మిలకు తెలంగాణ గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని, కిరాయి మనుషుల తోలుబొమ్మల ఆటలను తెలంగాణ ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ వనరులను దోచుకున్న ఘనత వైఎస్ కుటుంబానిదని, నాడు మానుకోటలో జగన్‌ను తెలంగాణ ప్రజలు అడ్డుకున్న చరిత్రను షర్మిల మర్చిపోయారా? అని ప్రశ్నించారు. గవర్నర్‌కు కవిత ఇంటిపై దాడి జరిగినప్పుడు గుర్తు లేదా? ప్రభుత్వ విప్ నిల దీశారు. తెలంగాణను మరోమారు దోచుకోవ డానికే వీరంతా బయలుదేరారని మండిపడ్డారు.





## ఇక ఎన్డీటీవీని చూడాల్సిన అవసరం లేదు

### ప్రణయ్ రాయ్, రాధికారాయ్‌ల రాజీనామాలపై కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్,నవంబర్30(ప్రజామంటలు):** ఎన్డీటీవీ ఫౌండర్, ప్రమోటర్ అయిన ప్రణయ్ రాయ్ ,ఆయన భార్య రాధికా రాయ్ కూడా తప్పుకున్నారు. అయితే ఈ విషయంపై టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఎన్డీటీవీని అన్‌ఫాలో చేస్తున్నట్లు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎన్డీటీవీ నిష్పాక్షిక సమాచారాన్ని ఇచ్చి బాగా పనిచేసిందని కేటీఆర్ తెలిపారు.ఎన్డీటీవీలో మెజారిటీ షేర్లు ఇప్పటికే అదానీ గ్రూప్ దక్కించుకుంది. యాజమాన్యపు హక్కులను కూడా సొంతం చేసుకుంది. ఎన్‌డీటీవీ ప్రమోటింగ్ కంపెనీల్లో ఒకటైన ఆర్ఆర్‌పీఆర్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను అదానీ కొనుగోలు చేశారు. దాంతో ఎన్‌డీటీవీలో అదానీ గ్రూప్‌నకు 29.18 శాతం ఈక్విటీ వాటాగా లభించింది.

అలాగే, బహిరంగ మార్కెట్ ద్వారా ఈ మీడియా సంస్థకు చెందిన మరో 26 శాతం వాటా కోసం ఓపెన్ ఆఫర్ ప్రకటించింది. మొత్తంగా ఎన్డీటీవీలో ప్రస్తుతం అదానీ గ్రూప్ 55.18 శాతం వాటా దక్కించుకుంది. ప్రణయ్ రాయ్, రాధికా రాయ్ డైరెక్టర్ పదవులకు రాజీనామా చేయడంతో.. సుదీప్త భట్టాచార్య, సంజయ్ పుగాలియా, సెంథిల్ సిన్నియ చెంగల్వరాయన్‌లను కొత్త డైరెక్టర్లుగా నియమించారు.





# తెలంగాణలో పెరిగిన ఉపాధి అవకాశాలు

- కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలతో గ్రామాల్లో అభివృద్ధి
- పల్లె నిద్రలో మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,నవంబర్30(ప్రజామంటలు):** తెలంగాణలో ఉపాధి అవకాశాలు పెరిగాయని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సిఎం కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలతో రాష్ట్రంలోని గ్రామాలు నివాస యోగ్యంగా మారాయన్నాయన్నారు. ఉపాధి అవకాశాలు పెరిగితే ఊర్లు స్వయం సమృద్ధి సాధిస్తాయన్నారు. యువత నూతనంగా ఆలోచించి భిన్నమైన రంగాలను ఎంచుకోవాలని సూచించారు. పల్లె నిద్రలో భాగంగా వనపర్తి జిల్లాలోని రేవల్లి మండలం తల్పునూరులో ప్రజల సమస్యలను మంత్రి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో వాడవాడనా తిరిగి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. పల్లె నిద్రతో మరుగునపడిన సమస్యలు తన దృష్టికి వస్తున్నాయని చెప్పారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించానని చెప్పారు. సాగునీటి వసతితోపాటు, 24 గంటల ఉచిత కరెంటు అందిస్తుండటంతో బీళ్లన్నీ పొలాలుగా మారుతున్నాయని, దీంతో గ్రామాల్లో దారులు సమస్యగా తయారయ్యాయని చెప్పారు. కాగా, తుల్పునూరుకు చెందిన రుక్మాకర్ రెడ్డిని మంత్రి అభినందించారు. 35 ఏండ్ల తర్వాత అమెరికా నుంచి స్వగ్రామానికి వచ్చిన రుక్మాకర్.. మేకలు పెంచుకోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. దళితబంధులో కూడా ఇలాంటి యూనిట్లు అందిచవచ్చన్నారు.



## చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్,నవంబర్30(ప్రజామంటలు):** విద్యార్థులను చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాలలోను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం సనత్ నగర్ వెల్ఫేర్ గ్రౌండ్ లో రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించే విద్యార్థుల స్పోర్ట్స్ మీట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం తరగతి గదులలో, పరీక్షలకు సిద్ధం కావడం వంటి వత్తిడుల నుంచి విద్యార్థులకు క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని, క్రమ శిక్షణ కూడా అలవడుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక ఇతర రంగాలపై కూడా ఆసక్తి చూపాలని సూచించారు. సమాజంలో విద్యకు ఎంతో గౌరవం, గుర్తింపు ఉన్నదని గుర్తించి మంచి విద్యావంతులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు. క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని, ఆ రెండింటిని ఒకే తీరుగా స్వీకరించాలని చెప్పారు. ఈ పోటీలలో 50 పాఠశాలలకు చెందిన వెయ్యికి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా మంత్రి విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, డిప్యూటీ డీఈవో యాదయ్య, అసోసియేషన్ అధ్యక్షులు అగస్టీన్, జనరల్ సెక్రటరీ సుధాకర్, ఖుతుబుద్దీన్, వీవీ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో పంచాయితీ కార్యదర్శి

**జనగామ,నవంబర్30(ప్రజామంటలు):** ఇంటి ఆస్థి మార్పిడి విష యంలో గ్రామస్థుడి నుంచి లంచం తీసుకున్న పంచాయతీ కార్య దర్శిని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. జనగామ జిల్లా రఘునాథపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ రూ. 4500 తీసుకుంటుండగా ఏసీబీ వరంగల్ డీఎస్పీ సుదర్శన్ నేతృ త్వంలో దాడులు చేసి పట్టుకున్నారు. గ్రామానికి చెందిన పేర్ని మల్లేశ్ అనే వ్యక్తి ఇంటి మ్యుటేషన్ విషయంలో పంచాయతీ కార్య దర్శి సంతోష్‌ను సంప్రదించాడు. అతడు డబ్బులు డిమాండ్ చేయ డంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి డబ్బులు తీసుకుంటుండగా బుధవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతనితోపాటు ఇదే గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది నగేశ్‌ను కూడా అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు.

## ఇడి విచారణకు హాజరైన విజయ్ దేవరకొండ

**హైదరాబాద్,నవంబర్30(ప్రజామంటలు):** టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇడి విచారణకు హాజరయ్యారు. ఇటీవల విడుదలైన లైగర్ సినిమా బ్జడెట్ విషయంలో పలు ఆరోపణలు వచ్చాయి. విదేశాల నుండి పలువురు రాజకీయ నేతల అకౌంట్‌ల నుంచి ఈ సినిమా నిర్మించడానికి నగదు బదిలీ అయినట్లు సమాచారం. ఈ వ్యవహారానికి సంబం ధించి ఈ నెల 18వ తేదీన పూరి జగన్నాథ్, ఛార్మిలను ఇడి విచారించిన సంగతి తెలిసిందే. తాజాగా విజయ్ దేవరకొండను ఇడి ప్రశ్నించింది. 'లైగర్' సినిమా గురించి, ఆయన పారితోషికంపై ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మనీ యాక్ట్ (ఫెమా) ఉల్లంఘించారనే అంశంపై వారిని విచారిస్తోంది.

## నిజాంసాగర్‌లో నాటు తుపాకులు కలకలం

**కామారెడ్డి,నవంబర్30(ప్రజామంటలు):** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్‌లో నాటు తుపాకులు కలకలం సృష్టించాయి. గంజాయి సాగుచేస్తున్నారనే సమాచారంతో ఆబ్కారి అధికారులు నిజాంసాగర్ మండలం సంగీతంలో దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి ఇంట్లో సోదాలు చేయగా గంజాయి మొక్కలతోపాటు రెండు నాటు తుపాకులు లభించాయి. దీంతో వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని ఎక్సైజ్ అధికారులు బాన్సువాడ పోలీసులకు అప్పగించారు. కాగా, నాటు తుపాకులను జంతువుల వేటకు వాడుతున్నట్లు నిందితుడు తెలిపాడు.

## మానకొండూరులో దారుణం

### బస్సు ఢీకొనడంతో ఇద్దరు మహిళల మృతి

**కరీంనగర్,నవంబర్30(ప్రజామంటలు):** మానకొండూరులో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి ఇద్దరు బలయ్యారు. బుధవారం వేకువ జామున మండల కేంద్రంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఇద్దరు మహిళలను ఆర్టీ బస్సు ఢీకొట్టింది. దీంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.మృతులను మానకొండూరులోని బుడిగ జంగాల కాలనీకి చెందిన రాజవ్వ, లచ్చవ్వగా గుర్తించారు. మృత దేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ దవాఖానాకు తరలించారు.

## షర్మిల వెనక ఎవరున్నారో... జగ్గారెడ్డి



**హైదరాబాద్,నవంబర్30(ప్రజామంటలు):** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల పాదయాత్రను అడ్డ కోవడం సరికాదని కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ప్రజా సమస్యల కంటే.. రాజకీయ పోరాటం ఎక్కువైందని, ఎవరైనా స్వేచ్ఛగా పోరాటం చేసే హక్కు ఉందని, షర్మిల పాదయాత్ర అడ్డుకోవడం సరికాదని అన్నారు. షర్మిలపై దాడి.. అరెస్ట్ ఖండిస్తున్నామన్నారు. బీజేపీ, టీఆర్ఎస్ , షర్మిల వ్యవహారం అంతా రాజకీయ డ్రామాగా అభివర్ణించారు. షర్మిల రాజకీయం వెనక ఉన్నది ఎవరు?.. టీఆర్ఎస్‌కు ఉపయోగ పడేలా చేస్తున్నారా? లేక బీజేపీకి ఉపయోగ పడేలా చేస్తున్నారా? అనే చర్చ జరుగుతోందని, తెలంగాణలో కన్ఫ్యూజ్ రాజకీయం నడుస్తుందని అన్నారు. ఇప్పుడు పాదయాత్రలు చేయడం ఫ్యాషన్ అయ్యిందని, వ్యక్తిగా ఇమేజ్ పెంచుకునే పనిలోనే ఉన్నారని, సమస్యలపై చేయడం లేదని విమర్శించారు. బండి సంజయ్ సమస్యల గురించి మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. అందరూ కలిసి కాంగ్రెస్ ఓటు బ్యాంకు చీల్చాలని కుట్ర చేస్తున్నారని, టీఆర్ఎస్‌కు అనుకూలించే రాజకీయం చేస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు.

## పేదల అభ్యున్నతికి ప్రభుత్వం అహర్నిశలు కృషి


### టిఆర్ఎస్‌లో చేరిన వారిని ఆహ్వానించిన ఎమ్మెల్యే

**నల్లగొండ,నవంబర్30(ప్రజామంటలు):** పేదల అభ్యు న్నతికి తెలంగాణ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం నేరడు గొమ్ము మండలం కచరాజుపల్లి గ్రామానికి చెందిన 30 మంది టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్న దని భరోసా ఇచ్చారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయా యని అన్నారు. రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే నని పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డు, రైతు వేదికలను ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. దశాబ్దాల భూవి వాదాలకు తెరదించి భూయజమానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ధరణీ పోర్టల్ ను రూపొందించిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మ నాయక్, జడ్పీటీసీ కేతావత్ బాలు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లోకసాని తిరపతయ్య, వైస్ ఎంపీపీ అరేకంటి రాములు, ఎంపీటీసీ వంకునవత్ బిక్కు నాయక్, సర్పంచ్ వంకునవత్ నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రలకు పర్మిషన్ ఇవ్వకపోతే ఎలా: ఈటెల

**హైదరాబాద్,నవంబర్30(ప్రజామంటలు):** తెలంగాణలో పాదయాత్రలకు పర్మిషన్ ఇవ్వకపోవడంపై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ స్పందించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... వైఎస్సార్టీపీ అధినేత్రి షర్మిలపై పోలీసులు వ్యవరించిన తీరు సరిగా లేదన్నారు. కేసీఆర్ చేస్తోన్న వ్యవహారం తప్పని చెప్పుకొచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి ఇట్లా చేస్తే తెలంగాణ ఉద్యమం నడిచేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అరాచకం జరుగు తుందని విమర్శించారు. పోలీసులు కూడా దుర్మార్గంగా వ్యవస్తున్నారన్నారు. కేసీఆర్ కేసు పెట్టమంటేనే పోలీసులు కేసు పెడుతారని తెలిపారు. ప్రజలపై అరాచకం జరుగుతుందని మండిపడ్డారు. ప్రజలు తిరగపడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఈటల రాజేందర్ హెచ్చరించారు.



## తాము వదిలిన బాణం తానా అంటే తందానా అంటున్న తామర పువ్వులు

- షర్మిల తీరుపై కవిత ట్వీట్

**హైదరాబాద్,నవంబర్30(ప్రజామంటలు):** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీరుపై ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. ఈ మేరకు సెటైరికల్‌గా ట్వీట్ చేశారు. తాము వదిలిన బాణం.. తానా అంటే తందానా అంటున్న తామర పువ్వులు అంటూ వ్యంగ్యాస్త్రం సంధించారు. ప్రగతిభవన్ ముట్టడి పేరుతో వైఎస్ షర్మిల మంగళవారం మధ్యాహ్నం నానా హంగామా చేసిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం వరంగల్ జిల్లాలో చోటు చేసుకున్న పరిణామాలతో పోలీసులు షర్మిల పాదయాత్రను ఆపి, ఆమెను హైద రాబాద్‌కు తరలించారు. దీనికి నిరసనగా మంగళవారం మధ్యాహ్నం ఆమె ప్రగతి భవన్ ముట్టడికి బంజారా హిల్స్‌లోని తన నివాసం లోటస్‌పాండ్ నుంచి బయలుదేరారు. సోమాజిగూడలో ఉన్న వైఎస్ విగ్రహం వద్ద నుంచి ప్రగతిభవన్ వెళ్లేందుకు ఆమె



కార్యకర్తలతో రాజ్‌భవన్ మార్గంలో ఆర్భా టంగా బయలు దేరారు. ఈ క్రమంలోనే పంజగుట్ట పోలీసులు వాళ్లు వెళ్తున్న ర్యాలీని సోమాజిగూడలోని యశోద దవాఖాన దగ్గర అడ్డుకున్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని.. తిరిగి వెళ్లిపోవాలని సూచించారు. ఇంతలోనే షర్మిల కారులో వచ్చి పోలీసులపై పరుష పదజాలంతో దురుసుగా మాట్లాడారు. కార్యకర్తలు, షర్మిల హంగామా చేస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. షర్మిలను కారులో దిగాలని పోలీసులు సూచిస్తున్నా ఆగకుండా పోలీసులపై దూసుకెళ్లారు. దీనిని రికార్డు చేస్తున్న మహిళా ఎస్సై చేతిలో నుంచి సెల్‌ఫోన్‌ను కూడా లాగేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి, ప్రజలు ఇబ్బందులకు గురవుతుండటంతో, ట్రాఫిక్ క్రేన్‌ను రప్పించి, డ్రైవింగ్ సీట్‌లో ఆమె కూర్చొని ఉండగానే కారును టోయింగ్ చేస్తూ ఎస్సార్ నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయితే షర్మిలను అరెస్టు చేయడాన్ని బీజేపీ నేతలతోపాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఖండించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 'తాము వదిలిన బాణం.. తానా అంటే తందానా అంటున్న తామర పువ్వులు' అంటూ ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు.

### "పెన్షనర్స్ డే" నిర్వాహణకు ఏర్పాట్లు
## అధ్యక్షులు ఎల్ల గంగరాజం

**జగిత్యాల నవంబర్ 30 (ప్రజామంటలు):** ఈ నెల 17 న పెన్షనర్స్ డే ను పురస్కరించుకొని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎల్ల గంగరాజం అన్నారు. బుధవారం స్థానిక సంఘ భవనంలో పెన్షనర్స్ డే ను పురస్కరించుకొని



కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ల గంగరాజం మాట్లాడుతూ.... పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహించు కుందా మని అందుకు కార్యవర్గ సభ్యుల సహకారం అవసరమని కోరారు. అలాగే ప్రభుత్వం నుంచి పెన్షనర్స్ కు బకాయీ ఉన్న మూడు డి.ఏ. లపై నివేధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఏటా పెన్షనర్లు ప్రభుత్వానికి సమర్పించే లైఫ్ సర్టిఫికెట్ సమకూర్చే అవకాశం పెన్షనర్స్ భవనంలోనే ఏర్పాటు చేస్తున్న విషయంపై ప్రచారం చేయాల్సిన అవసరం ఇంకా ఉందన్నారు. 70 ఏండ్లు దాటిన సంఘ సభ్యులను ఈ సారి ఘనంగా సన్మానించుకొందామని గంగరాజం పిలుపునిచ్చారు. ఈ సన్మానానికి అర్హులైన పెన్షనర్స్ తమ ఐడి కార్డు జిరాక్స్ 2 ఫోటోలను ఈ నెల 10 వ తేదీలోగా అందించాలని గంగరాజం కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కరభుజా రవీందర్, గంగాధర్, మురళీకృష్ణ, మల్లిఖార్జున్ తోపాటు పలువురు ఉన్నారు.

## నిరుద్యోగ భృతికై బిజెవైఎమ్ వినతిపత్రం

**ధర్మపురి నవంబర్ 30 (ప్రజామంటలు):** తెలంగాణ భారతీయ యువ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని ఖాళీగా ఉన్న శాఖలకు



ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎమ్మార్వో కు ధర్మపురి బీజేవైఎమ్ పట్టణ శాఖ అధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో గాజు భాస్కర్, బెజ్జరపు లవన్, మన్నలోజి సూరజ్, దివిటీ శ్రీధర్, నాయకులు నరవేని మూర్తి బండారి సత్యనారాయణ, కషెట్టి హరీష్, ఓబీసీ మోర్చ అధ్యక్షులు నారవెని నగేష్, కొండవేని నర్సింహులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్‌కు నూతన భవనాన్ని నిర్మించాలి
### ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కన్వీనర్ మనీషా


**జగిత్యాల నవంబర్ 30 (ప్రజామంటలు):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నూతన భవనాన్ని నిర్మించాలని. అదేవిధంగా హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం బీసీ హాస్టల్ ఇన్చార్జికి



వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మనిషా మాట్లాడుతూ.... అమ్మాయిల హాస్టల్ ఒకటే బీసీ హాస్టల్ ఉండడం వలన అమ్మాయిలకి చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అదే విధంగా అమ్మాయిలకు నూతన భవనాన్ని కేటాయించాలని సరియైన వసతులను కల్పించాలని, విద్యార్థులు చలికాలితో ఇబ్బందులు పడుతున్నారని బెడ్ షీట్స్ అందించాలని కోరారు. విధంగా హాస్టల్లో మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టాలని వారికి తాగడానికి ప్యూరిఫైయర్ వాటర్ ఏర్పాటు చేయాలని, అలాగే మెస్ చార్జీలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రచన, వనిత, దివ్య, గౌతమి, రమ్య, హర్షిత, తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుండి జిల్లాస్థాయి
## వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

**జగిత్యాల నవంబర్ 30 (ప్రజా మంటలు):** 1 తేది నుండి మూడు రోజులపాటు సూర్య హై స్కూల్ నందు జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం-విద్యాశాఖ అధికారి బి. జగన్మోహన్ రెడ్డి. జవహర్లాల్ నెహ్రూ సైన్స్ మ్యాథమెటిక్స్ అండ్ ఎన్విరాన్మెంటల్ ఎగ్జిబిషన్ మరియు ఇన్స్పైర్ అవార్డు సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా అన్ని కమిటీలక జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బి.



జగన్మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ....అన్ని కమిటీలు వారి వారి బాధ్యతలను పూర్తిగా నిర్వహించి జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ విజయవంతం చేయాలని ప్రధానోపాధ్యాయులకు సైన్స్ ఉపాధ్యాయులకు తెలియజేశారు. సైన్స్ ప్రదర్శనలో ఏడు ఉప అంశముల ఆధారంగా ప్రాథమికోన్నత పాఠశాల (జూనియర్) ఉన్నత పాఠశాలలు(సీనియర్), బోధనోపకరణ విభాగంలో ఉపాధ్యాయులు, బి.ఎడ్, డిఎడ్ శిక్షణ ఉపాధ్యాయులు పాల్గొనవచ్చును అన్నారు. వైజ్ఞానిక ప్రదేశంలో గూగుల్ ఫారం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రదర్శనలు 201, ఇన్స్పైర్ అవార్డు మానక్ 65 విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

# రైతుల క్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం

### పొన్నాల లక్ష్మయ్య

**జనగామ నవంబర్ 30 (ప్రజామంటలు):** జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల రుణమాఫీ రైతు బీమా రైతు బంద్ ధరణి పోర్టల్ మీద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైన పోరుబాటగా జనగామ చౌరస్తా నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీగా వెళ్లారు. ముఖ్యఅతిథిగా ర్యాలీలో పాల్గొన్న టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అనంతరం రైతుల సమస్యలు పరిష్కరించాలని, జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య లేకపోవడంతో అసహనం వ్యక్తం చేసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కి టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ.... ధరణి పోర్టల్ నిర్వహిస్తున్నది ప్రభుత్వం కాదా అని అన్నారు. సీఎం ప్రజల ఆస్తుల వివరాలను ప్రయివేటు కంపెనీలకు దారాదత్తం చేశారన్నారు. వ్యక్తుల ఆస్తుల వివరాల సమాచారం రహస్యంగా ఉంచాలని అన్నారు. కానీ ప్రయివేటు వ్యక్తులకు, కంపెనీలకు చేతుల్లోకి వెళ్లి దుర్వినియోగం అవుతోందని అన్నారు. భూములు ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, 24 లక్షల ఎకరాల భూముల వివరాలు ధరణిలో కనిపించడం లేదని,తక్షణమే భూ సమస్యలను పరిష్కరించాలని, ధరణితో రాష్ట్ర ప్రభుత్వం రైతుల పొట్ట కొడుతోందని అన్నారు.ప్రభుత్వం తక్షణమే రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.పోడు భూముల పట్టాలు ఇవ్వకుండా కమిటీలతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు.అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలివ్వాలని, కేసీఆర్ పాలనలో రైతులను ఆగం చేసింద్రని, రాష్ట్రంలో అప్పు లేని రైతు లేదని, ఎరువులు, విత్తనాలపై సబ్సిడీలు లేవని, కౌలు రైతును రైతే కాదంటున్నారు.వరికి కనీస మద్దతు ధర కూడా దక్కడం లేదని అన్నారు. తాలు, తరుగు, తేమ పేరుతో రైతులను నిలువునా దోచుకుంటున్నారని, అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని అన్నారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో టీఆరెస్,బీజేపీ వివాదాలు సృష్టిస్తున్నాయని, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. దాడులు, ప్రతి దాడులతో గందరగోళం సృష్టిస్తున్నాయని అన్నారు.పెట్టుబడులను గుజరాత్ కు తరలించుకుపోయేందుకు మోదీ కుట్ర చేస్తున్నారని,ఇది తెలంగాణకు తీరని నష్టం చేకూరుస్తుందని అన్నారు. పంతాలు, పట్టింపులతో కేసీఆర్, మోదీ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని,రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యమని,ఢిల్లీ లిక్కర్ స్కామ్, ఎమ్మెల్యేల కొనుగోళ్ల అంశంతో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా పక్కదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ మద్దరూ జడ్పిటిసి గిరికొండల్ రెడ్డి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజీ, జనగామ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా జనగామ పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, జనగామ జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్, నర్సయ్య పంతులు, ఓబీసీ సెల్ జనగామ జిల్లా అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్, జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేమల్ల రాజనర్సింహ రెడ్డి చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ జనగామ మండల అధ్యక్షుడు కొన్నె మహేందర్ రెడ్డి చేర్యాల మండలాధ్యక్షులు ఆది శ్రీనివాస్ కొమురవెల్లి మండల అధ్యక్షుడు గురువయ్యగౌడ్ తరిగొప్పుల మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ నర్మెట్ట మండల అధ్యక్షులు జంగిటి





అంజయ్య ఉమ్మడి మద్దరూ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్ బచ్చన్నపేట మండలాధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి సేవాదళ్ రాష్ట్ర ఆర్గనైజర్ సుంకర శ్రీనివాస్ రెడ్డి కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడికొండ శ్రీనివాస్ జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కల్యాణి, వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు జక్కుల వేణుమాధవ్ జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతిష్, జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యట క్రాంతి కుమార్ జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యండి మాజిద్, జనగామ జిల్లా నాయకులు బడికె కృష్ణస్వామి రంగు రవి మరిగడి ఎంపీటీసీ సలేంద్ర శ్రీనివాస్ జనగామ పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షుడు మోటే శ్రీనివాస్ బచ్చనపేట టౌన్ అధ్యక్షుడు మహాత్మా చారి చేర్యాల టౌన్ అధ్యక్షుడు చిరంజీవులు మరిగడి గ్రామ అధ్యక్షుడు వట్నాల రామకృష్ణ పసరమాట్ల గ్రామ అధ్యక్షుడు దేవులపల్లి నారాయణ వడ్లకొండ గ్రామ అధ్యక్షుడు ధర్మేందర్ సిద్ధెంకి గ్రామ అధ్యక్షుడుబాలమైసయ్య గానుపహాడ్ గ్రామ అధ్యక్షుడు ముక్కెర యాదగిరి వెంకీర్యాల గ్రామ అధ్యక్షుడు ప్రసాద్ పసరమాట్ల గ్రామ కాంటెస్ట్ అభ్యర్థి మధు బత్తిని నిఖిల్ మరిగడి గ్రామ ఉప సర్పంచ్ కురాకుల నాగరాజు జనగామ మండల సెల్ అధ్యక్షుడు ఆనంద్ ఎదునూరి కృష్ణ జాఫర్ షరీఫ్ తాటి కనుకస్వామి జయ మల్లేశ్ వేముల మల్లేశ్ దేవర సత్తయ్య జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ యండి ఫయాజ్ జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్ యసారపు పరుశురాములు, మరిగడి గ్రామ నాయకులు కర్రె పరుశురాములు, సుంకరి నర్సింహారెడ్డి సౌద మహేష్ కొండ శ్రీనివాస్ యండి అజం, బత్తిని నిఖిల్, సుల్తాన్, గోవింద రెడ్డి పులిగిల్ల శివయాదవ్, భిక్షపతి, బెజడి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్దే లక్ష్యం

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల నవంబర్ 30 (ప్రజామంటలు):** మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ అధ్యక్షతన బుధ వారం మున్సిపల్ సమావేశ మందిరములో జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశానికి హాజరైన గౌరవ ఎం.ఎల్.ఏ. డా.ఎం.సంజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) మంద మకరంద్. ఈ సందర్భముగా ఎం.ఎల్.ఏ. మాట్లాడుతూ%ొా%.. జగిత్యాల పట్టణములో గతంలో కంటే ఇప్పుడు చాల అభివృద్ధి చేసుకున్నామని ఇంకా జగిత్యాల పట్టణ ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ పార్కు, తెలంగాణా క్రీడా ప్రాంగణాలు, తెలంగాణ అమరవీరుల స్థూపం, అధునాతన వైకుంట దామాలు, పట్టణ గ్రీన్ కవర్, ఎఫ్ఎస్ టిపి లు అభివృద్ధి చేసుకుంటున్నామని, బయో మైనింగ్, ఇంటింటికి మిషన్ భగీరథ నీరు, పట్టణ ప్రజల సౌకర్యం నిమిత్తము ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయడము జరిగినది. అలాగే రాబోవు భవిష్యత్ అవసరాలను దృష్టిలో వుంచుకొని నూతన మాస్టర్ ప్లాన్ ను త్వరలోనే అమలు పరుచుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలందరూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేదించి వాటి స్థానములో జ్యూట్ బ్యాగులు బట్ట సంచులు వాడుతూ గృహిణిలు అందరు తప్పకుండా ప్రతి ఇంటి నుండి వెలువడే చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసి మునిసిపల్ వాహనాలకు ఇవ్వడము ద్వారా తడి చెత్తను ఎరువుగాను పొడి చెత్తను రీ సైకిలింగ్ నకు పంపడము ద్వారా డంపింగ్ యార్డుల వద్ద చెత్త అనేది పేరుక పోవడము జరుగదు. పట్టణ పరిశుభ్రత అనేది అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరి భాగస్వామ్యముతోనే జగిత్యాల పట్టణమును "క్లీన్ అండ్ గ్రీన్ సిటీ గా" మార్చడము సాధ్యమౌతున్నది అని పట్టణ ప్రజలకి పిలుపునిచ్చారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన సభ్యులు డా. ఎం. సంజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలుపుతూ, వారి ఆధ్వర్యములో పట్టణ అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామని అలాగే (25) ఎజెండా అంశములను ముఖ్యంగా పట్టణములో ధరూర్ నుండి మంచినీళ్ళ భావి వరకు సెంట్రల్ మీడియన్ స్థంబాలకు ఎల్.ఈ.డి. స్ట్రిప్ లైటింగ్ ఏర్పాటుకు రూ.20.00 లక్షలు, పట్టణములోని అన్ని



వార్డులలో పొడి, తడి మరియు ప్రమాదకర వ్యర్థాల కోసము మూడు డబ్బాలు సమకూర్చుట నిమిత్తము రూ.15.00 లక్షలు, ఎస్సి అండ్ బిసి గ్రేవ్ యార్డుల వద్ద హై మాస్ట్ లైట్లు ఏర్పాటు చేయుటకు రూ.4.50 లక్షలు పట్టణ ప్రగతి నిధులతో చేపట్టుటకు మరియు తారక రామ నగర్ లోని ఖబరస్థాన్ వద్ద హై మాస్ లైట్లు అమర్చుటకు రూ.2.50 లక్షల తో పనులు చేపట్టుటకు కౌన్సిల్ యందు ప్రవేశ పెట్టగా గౌరవ సభ్యులు ఆమోదము తెలిపినారని తెలియచేసారు. అంతేకాకుండా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) మంద మకరంద్ విధులలో చేరిన తరువాత మొట్ట మొదటి సారిగా కౌన్సిల్ సమావేశమునకు వచ్చినందున వారికి కౌన్సిల్ పక్షాన కృతజ్ఞతలు తెలిపినారు. ఈ సమావేశములో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఇంచార్జ్ కమిషనర్ రాజేశ్వర్, అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### దేశానికి వెన్నెముక రైతు - పాట వీడియో
# ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్

**జనగామ నవంబర్ 30 (ప్రజామంటలు):** తెలంగాణ సారధి జనగామ జిల్లా కళాకారులు రూపొందించిన దేశానికి వెన్నెముక రైతు వీడియో పాటను జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్, పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్ర ప్రసాద్ తో కలసి ఆవిష్కరణ చేశారు. ఈ పాట పిన్నింటి రత్నం రచనలో పన్నీరు శ్రీనివాస్ వారి మిత్రబృందం కలిసి నటించిన పాటను కలెక్టర్ అభినంధించి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వ%శీ% రైతులకు రైతుబందు రైతుభీమా, రైతు వేదికలు కల్పించి రైతును రాజు చెయ్యడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నదని, ప్రభుత్వ పథకాలపై సాంస్కృతిక సారధి కళాకారులు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు గట్టగల్ల సంజీవ, గద్దర్ సాంబయ్య, గెంటే హరిప్రసాద్, బానోత్ గణేష్, సంజీవ్ నాయక్, కేమిడీ కనకరాజు, జనగామ శంకర్, గడిపే బాలయ్య, తిప్పర్తి



శ్రీనివాసులు, ముక్కెర సంపత్ కుమార్,బొమ్మెర రవి, సోమన్న, పద్మ, చామంతి, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

### సర్కార్ బడిలో
# మాయమైన పచ్చని చెట్లు

**చెట్లను కోసి అమ్ముకున్న "ఎస్ఎంసి చైర్మన్"...?**

**ఆదివారం దొంగచాటు గా "ఆరు చెట్ల నరికివేత"**

**జిల్లా అటవీశాఖ, జిల్లా విద్యాశాఖ అధికారులకు పిర్యాదు**

**విచారణ జరిపి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి**

**విడిసి అధ్యక్షులు నక్క చంద్రమౌళి విజ్ఞప్తి**

**బుగ్గారం నవంబర్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం జడ్పి హైస్కూల్ ప్రాంగణంలో గల 6 (ఆరు) పచ్చని చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా, కనీసం స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ తీర్మాణం కూడా లేకుండా నరికివేశారని



గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షులు నక్క చంద్రమౌళి బుధవారం జిల్లా అటవీశాఖ, జిల్లా విద్యాశాఖ అధికారులకు పిర్యాదు చేశారు. దీని వలన పాఠశాలలోని ప్రకృతి అంతరించడం, పర్యావరణం క్షీణించడం, పిల్లలకు నిలువ నీడలేకుండా పోవడం, ప్రాణవాయువైన ఆక్సిజన్ ఉత్పత్తి నిలిచిపోవడం జరుగుతోందన్నారు. ఏకంగా స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ చైర్మన్ గా ఉన్న మూల శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి గత ఆదివారం ఎవరికి చెప్పకుండా, దొంగ చాటుగా ఇట్టి చెట్లను కోయించి




అమ్ముకున్నట్లుగా తెలిసిందని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. తగు విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని, ఇలాంటి పరిస్థితులు మరెక్కడా కూడా పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు.

### ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్లో
## జగిత్యాల జిల్లాకు ప్రాధాన్యత

**ముక్రం తో పాటు మరో నలుగురికి చోటు**

**జగిత్యాల నవంబర్ 30 (ప్రజామంటలు):** యాదగిరిగుట్టలో ఇటీవలే జరిగిన మూడవ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కౌన్సిల్ కు జగిత్యాల జిల్లా నుంచి ఐదుగురిని ఎంపిక చేసినట్లు ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎండి ముక్రం తెలిపారు. రాష్ట్ర కార్యవర్గంలో జగిత్యాల జిల్లా నుంచి ఏఐటియుసి కి చెందిన ఎండి ముక్రం, సుతారి రాములు, ఎండి ఉస్మాన్, సాయీశ్వరి (అంగన్వాడీ), కొక్కుల శాంత (బీడీ కార్మిక సంఘం) లను ఎంపిక చేశారని ముక్రం పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన ఐదుగురిని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్, రాష్ట్ర కార్యదర్శి బాలరాజ్, వి.ఎస్. భోస్ లు అభినందించారని ముక్రం తెలిపారు.



## బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

**ఇబ్రహీంపట్నం నవంబర్ 30 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల కార్యవర్గ సమావేశం మండల ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్ అధ్యక్షతన జరిగింది, మండల ఇంచార్జి పుదారి అరుణ మాట్లాడుతూ....



2023 అధికారమే లక్ష్యం గా పనిచేయాలి. అదే విధంగా బూత్ కమిటీలు పూర్తి చేయాలి. రాబోయే రోజులో భారతీయ జనతా పార్టీ కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే ను గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రెడ్డి, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి బండి గోపాల్, మండల ఉపాధ్యక్షులు రాజు, మండల కార్యదర్శి సతీష్, భాస్కర్, బీజేవైఎం అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్, బీజేవైఎం ఉప అధ్యక్షులు మహేందర్, శ్రీనివాస్, చారి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం

**ఇబ్రహీంపట్నం నవంబర్ 30 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామములో ప్రతి నెల చివరి రోజున నిర్వహించబడే పౌర హక్కుల దినోత్సవం



సందర్భంగా అంటరానితనం నిర్మూలించడానికి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ , ఉప సర్పంచ్, ఎంపీ.టి.సి, నాయబ్ తహశీల్దార్, ఏ.ఎస్.ఐ, గిర్దావార్, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సామర్థ్యాలకు అనుగుణంగా బోధించాలి

**జనగామ నవంబర్ 30 (ప్రజామంటలు):** తొలిమెట్టు కార్యక్రమాన్ని లెసన్ ప్లాన్స్, టీచింగ్ లెర్నింగ్ మెథడ్ ద్వారా విద్యార్థులకు చక్కగా అర్థమయ్యేటట్లు అవగాహన చేయాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని



జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి కే . రాము అన్నారు. బుధవారం ప్రాథమిక పాఠశాల వెంకిర్యాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న మౌలిక భాష గణిత సామర్థ్యాలను తరగతి గదిలో ఏ మేరకు బోధిస్తున్నారు విద్యార్థుల ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. మన ఊరు మనబడి పనులను వేగవంతం చేసి తొందరగా పనులు పూర్తి చేయాలని కోరారు. యూనిఫార్మ్, పాఠ్యపుస్తకాలు అందరికీ అందినవలేదా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ దూడల రమేష్, రామరాజు, ఎం.లలిత, బి. విద్యారాణి తదితరులు ఉన్నారు.



జీవ వైవిధ్యం మరియు ప్రజల జీవవైవిధ్య నమోదుపై రాష్ట్ర స్థాయి వర్చువల్ శిక్షణలో పాల్గొన్న జగిత్యాల జిల్లా జీవ వైవిధ్యం కమిటీ చైర్ పర్సన్ మరియు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్


### తపాలా సేవల గురించి

## ఇంటింటి ప్రచారం

**మల్లాపూర్ నవంబర్ 30 (ప్రజామంటలు):** పోస్ట్ ఆఫీస్ తపాలా సేవల గురించి అధికారుల ఆదేశానుసారము రాఘవపేట బిఓ లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది ఇందులో ఎస్బి, ఆర్డిఎస్ఎస్ఎ, టిడి, ఆర్ పి ఎల్ఐ, సేవల గురించి అందరికీ తెలియజేసి కొత్త ఖాతాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు ఆత్మారాం, రామకృష్ణ, రాజేశం, శేఖర్, స్వాతి, భూమేష్, రమణ, శివ, పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

**గొల్లపల్లి నవంబర్ 30 (ప్రజామంటలు):** మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన కాంపల్లి హనుమాన్లును ప్రమాణస్వీకారం కార్యక్రమం మండల కేంద్రంలో శ్యాంసుందర్ గార్డెన్లో ప్రమాణస్వీకారనికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గొల్లపల్లి కమిటీ మార్కెట్



కమిటీ చైర్మన్ గా నియమితులైన కమ్ పెల్లి హనుమాన్లు కనుకుట్ల లింగారెడ్డి పాలకవర్గాన్ని ప్రమాణ స్వీకారం మంత్రి, జెడ్పీ చైర్ పర్సన్ చేతుల మీదుగా చేయించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కంపల్లి హనుమన్లు ప్రమాణస్వీకారం అనంతరం మాట్లాడుతూ.... రైతులకు టిఆర్ఎస్ గవర్నమెంట్ అండగా ఉంటుంది అని అన్నారు. రైతు బీమా రైతు బంధు రైతులకు ఉచిత కరెంటు ఇస్తుందని అన్నారు. ముఖ్య అతిథులుగా జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సొసైటీ చైర్మన్ రాజ సుమన్ రావు, చందర్ సొసైటీ చైర్మన్ వెంకట మాధవరావు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గంగారెడ్డి జెడ్పిటిసి జలంధర్, ఎంపిపి నక్క శంకర్ ,వైస్ చైర్మన్ ఆవుల సత్యం, సర్పంచ్లు, ఎంపీటీసీ ఎంపీటీసీలు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### పారిశుద్ధ కార్మికులకు డ్రెస్ కోడ్, బట్టల పంపిణీ

**మెట్ పల్లి నవంబర్ 30 (ప్రజామంటలు):** మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులకు విధులలో వాడే నూతన డ్రెస్ కోడ్ బట్టలను చైర్మన్ రానావేని సుజాత సత్య నారాయణ పారిశుద్ధ కార్మికులకు పంపిణీ చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.... కార్మికులకు ఏ అవసరము ఉన్న



ఎప్పటికప్పుడు వారికి సౌలభ్య వసతులు కల్పించడం జరుగుతుందని విధులలో ఉండే కార్మికులకు ఈ నూతన మున్సిపల్ కోడ్ దుస్తులు వారికి రక్షణ కవచంగా ఉంటుందని ప్రతి సంవత్సరం యధావిధిగా పంపిణీ జరుగుతుందని ఇవేగాక ఇతర వారికి వచ్చే వస్తువులు ఆరోగ్య పరంగా కూడా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్ వొజ్జల బుచ్చిరెడ్డి, ఇంచార్జ్ కమిషనర్ రాజ్ కుమార్, చర్ల పెల్లి రాజేశ్వర్ గౌడ్, సానిటేషన్ ఇంచార్జ్ అక్షయ్ కుమార్, ముజీబ్ మున్సిపల్ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో కాంగ్రెస్ నిరసన కార్యక్రమం

**హుస్నాబాద్ నవంబర్ 30 (ప్రజామంటలు):** రైతు రుణమాఫీ వెంటనే అమలు చేసి, రైతాంగం సమస్యలు తీర్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... వచ్చే తెలంగాణ బడ్జెట్లో రైతు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్ తో 30 లక్షల రైతు కుటుంబాలు సతమతమవుతున్నాయి అనీ అన్నారు. పోడు భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో జరిగే అవకతవకలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి హుస్నాబాద్ రైతాంగానికి నీటినీ అందించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే, పోడు భూముల సమస్యలను పరిష్కరించక పోవడం వల్లే అధికారులపై గిరిజనులు దాడికి దిగుతున్నారన్నారు. వ్యవసాయ ప్రణాళిక క్యాలెండర్ విడుదల చేసి రైతులకు ప్రయోజన కార్యక్రమాలు చేసే ఆలోచన లేదు కానీ, బిఆర్ఎస్ అనే పేరిట దేశంలోని రైతు సంఘాలను పిలిచి ఎం ఉద్ధరిస్తారని కెసిఆర్ ను ప్రశ్నించారు. రైతులు, నిరుద్యోగులు గిరిజనుల పక్షాన వారి సమస్యలపై కొట్లాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. తన పార్లమెంటు పరిధిలోని ప్రజల సమస్యలు పట్టవు కానీ పాదయాత్రల పేరిట రాష్ట్రమంతా తిరుగుతాడని భాజాపా ఎంపీ సంజయ్ ని ఉద్దేశించి పొన్నం విమర్శించారు. ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే గౌరవిల్లి ప్రాజెక్టు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని ఎంపిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం అబ్జర్వ్ రాజేష్ టీపీసీసీ మెంబర్ కేడం




లింగమూర్తి హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ మండల అధ్యక్షులు బంక చందు, అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, చిగురుమామిడి మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, కోయడ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, భీమదేవరపల్లి మండలాధ్యక్షులు మూసకొయ్యల ప్రకాష్, సైదాపూర్ మండలాధ్యక్షులు రవీందర్రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక ప్రభుత్వ కళ్ళు తెరిపించాలి

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**ధర్మపురి నవంబర్ 30 (ప్రజామంటలు):** దేశానికి వెన్నెముక అయిన రైతుల వెన్నెముక వెన్ను విరవడానికి సైతం రాష్ట్ర ప్రభుత్వం వెనకాడటం లేదని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాడిపర్తి జీవన్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ధర్మపురి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నిర్వహించిన ఒక్కరోజు రైతు నిరసన దీక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి తమ సుదీర్ఘ ప్రసంగంలో పలు విషయాలపై మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతే రాజుగా భావించి పాలించాయన్నారు. రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అంశం మేనిఫెస్టోలో పేర్కొని, అధికారం హస్తగతం కాగానే వైఎస్సార్ తొలి సంతకం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే రైతు బకాయిల మాఫీ, రైతు ఉద్యమాల కేసుల రద్దు చేశారని వివరించారు. ఉచిత విద్యుత్ పథకానికి పునాదులు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో కేసిఆర్ 9ఏళ్ళ పాలనలో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలం అయ్యారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ లో సవరణలు చేస్తాం. వీలుకాని పక్షంలో రద్దు చేస్తామని ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకే కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నదని స్పష్టం చేశారు. డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజక వర్గంలో రైతుల ఇబ్బందులను ఏకరువు పెట్టారు. సమస్యలపై రాజీ లేని




పోరు సల్పడానికి ఎల్ల వేళలా సిద్ధమన్నారు. కార్యక్రమ పర్యవేక్షకులు, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, పిసిసి సభ్యులు సంగనభట్ల దినేష్, వేముల సుభాష్, రాములు గౌడ్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మన్, సింహారాజు ప్రసాద్, అషెట్టి శ్రీను, కుంట సుధాకర్, నర్సింహులు, మహేందర్, అరేపెల్లి మల్లేశం, మొగిలి, రఫీయొద్దిన్, సీపతి సత్యనారాయణ, వొజ్జల లక్ష్మన్, గుడ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివాస్ ఉద్యమకారులకు అభినందనలు

### తెలంగాణ ఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షుడు దేవి ప్రసాద్

**హైదరాబాద్ నవంబర్ 30 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ ప్రారంభించిన అమరణ నిరాహార దీక్షను విచ్ఛిన్నం చేయడానికి కరీంనగర్ ప్రాంతంలో అరెస్ట్ చేసి ఖమ్మం జైలుకు తరలించిన నేపథ్యంలో జైల్లో కేసీఆర్ పైన ఇతర నాయకుల పై రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన తీవ్ర నిర్బంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కలిసి వచ్చిన ఉద్యమకారులకు తెలంగాణ ఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షుడు దేవి ప్రసాద్ అభినందనలు తెలిపారు. పదమూడు సంవత్సరాల క్రితం, ఒక అద్భుతమైన పోరాట రూపంగా ముందుకు వచ్చిన "పెన్ డౌన్" సమ్మె ప్రారంభమైన రోజు నవంబర్ 30, తెలంగాణవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ కేసీఆర్ గారిపై జరిగిన నిర్బంధానికి నిరసనగా మరియు సుప్రీం కోర్ట్ హైదరాబాద్ ఫ్రీ జోన్ గా మారుస్తూ ఇచ్చిన తీర్పును రాజ్యాంగ సవరణ ద్వారా రద్దు



చేయాలని ఉద్యోగులందరూ, 1969 తర్వాత మొట్టమొదటిసారిగా లక్షలాది ఉద్యోగులు జై తెలంగాణ నినాదం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న చారిత్రాత్మక దినం నవంబర్ 30, అని ఆయన అన్నారు. సిద్దిపేట లో జరిగిన ఉద్యోగ గర్జనలో కేసీఆర్ గారి ఆలోచనతో పురుడు పోసుకున్న పోరాట రూపమే "పెన్ డౌన్", .రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులు చేసినా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పోలీస్ క్యాంపులు పెట్టిన బెదరకుండా,ప్రతి ఉద్యోగి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిటారుగా నిలబడి,కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రకటించాలని నినదించిన పోరాట జ్వాల "పెన్ డౌన్", తెలంగాణ చారిత్రాత్మకమైన ఉద్యమాలలో ముఖ్యమైన సకల జనుల సమ్మె, సహాయ నిరాకరణ, "పెన్ డౌన్", లాంటి ఉద్యమాలతో పాటు మిలియన్ మార్చ్, సాగరహారం, లాంటి ఎన్నో అద్భుతమైన పోరాటాలలో ముందుండి నడిచిన ఉద్యోగులకు, ఉద్యమకారులకు దేవి ప్రసాద్ అభినందనలు తెలిపారు.



## వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

### ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కొప్పుల ఈశ్వర్

**గొల్లపల్లి నవంబర్ 30 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, స్థానిక జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్. ఈ సందర్భంగా గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా కాంపెల్లి హనుమాండ్లు మరియు వైస్



చైర్మన్ గా కనుకుంట్ల లింగారెడ్డి మరియు పాలకవర్గాన్ని జిల్లా మార్కెట్ అధికారి ప్రకాష్ చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేయించారు ఈ సందర్భంగా మంత్రి నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ మరియు పాలక వర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జలంధర్, ఎంపీపీ శంకరయ్య, జిల్లా ప్యాక్స్ చైర్మన్ ల ఫోరం అధ్యక్షులు సుంకిసాని రాజ సుమన్ రావు, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, చందోలి పిఎసిఎస్ చైర్మన్ మాధవరావు ,ధర్మారం వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, కొత్త వెంకటేష్,



బుగ్గారం జడ్పిటిసి బాదినేని రాజేందర్ రావు, మార్కెట్ కార్యదర్శి ఫయోసుద్దీన్, మార్కెట్ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు అంగన్వాడీ కేంద్రాలకు ఆదర్శ కావాలి

### సర్పంచ్ కొండ గణేష్

**సైదాపూర్ నవంబర్ 30 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండల్ వెన్కేపల్లి గ్రామ పంచాయతీ పరిధి లో



సర్పంచ్ కొండ గణేష్ అంగన్ వాడి కేంద్రం 3 లో కరెంట్ మరియు ఐహెచ్ఎల్ సదుపాయాలు కల్పించడం కోసం చేసిన పనులు పూర్తి కాగా ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జక్కి తిరుమల, వార్డ్ మెంబర్ గడ్డం శేఖర్, కారోబార్ గడ్డం రమేష్, అంగన్వాడీ టీచర్ గడ్డం మంజుల, నాయకులు కచ్చు రవిందర్ పాల్గొన్నారు.

## చట్టం దృష్టిలో అందరూ సమానులే

### జూనియర్ సివిల్ జడ్జి: జితేందర్

**గొల్లపల్లి నవంబర్ 30 (ప్రజామంటలు):** రాజ్యాంగం ద్వారా పౌరులకు కల్పించిన చట్టం ప్రకారం అందరూ సమానులేనని అందుకు ఏ ఒక్కరు అతీతులు కారని జగిత్యాల జూనియర్ సివిల్ జడ్జ్ పి. జితేందర్ అన్నారు. చట్టాల పట్ల విద్యార్థులు అవగాహనను కలిగి ఉండాలని సూచించారు.




ప్రజలకు చట్టం గురించి తెలియజేయాలని అన్నారు. బుధవారం రోజున గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా లీగల్ సర్వీసు కమిటీ మరియు కళాశాల జాతీయ సేవా పథకం విభాగం సంయుక్త ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి ముఖ్య అతిథిగా హాజరై చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు కళాశాల స్థాయి నుండి చట్టాలకు లోబడి సత్ప్రవర్తన కలిగిన పౌరులుగా సమాజానికి ఉపయోగపడాలని అన్నారు . ప్రజలు అణిచివేతకు గురైతే చట్టం ద్వారా రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోక్ అదాలత్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ రాజగోపాల్, కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి రేమిడి మల్లారెడ్డి, కళాశాల లెక్చరర్లు వెంకటకృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, బాలరాజు, తిరుపతి, రాంప్రసాద్, శ్రీనివాస్, ప్రసాద్, నాగలక్ష్మి, న్యాయవాది ప్రవీణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### చిదానందం కాలనీ

## పార్క్‌ను అభివృద్ధి చేస్తాం

### మంత్రి తలసాని


**సికింద్రాబాద్ నవంబర్ 30 (ప్రజామంటలు):** చిదానందం కాలనీ లోని పార్క్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పద్మారావు నగర్ లోని చిదానందం కాలనీ పార్క్ స్థలం



కొద్దికాలంగా కోర్టు వివాదాలలో ఉండగా, ఇటీవల కాలనీ వాసులకు అనుకూలంగా తీర్పు వచ్చింది. దీంతో బుధవారం చిదానందం కాలనీ వాసులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... పార్క్ ను ఎంతో అభివృద్ధి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. పార్క్ లో వాకింగ్ ట్రాక్, కూర్చునేందుకు అనువుగా గాజోబా నిర్మాణం, ఓపెన్ జిమ్, పచ్చదనం పెంపొందించే విధంగా మొక్కల పెంపకం చేపడతామని చెప్పారు. వెంటనే హార్టికల్చర్, జీహెచ్ఎమ్సీ అధికారులను అవసరమైన చర్యలు తీసుకోవాలని ఫోన్ లో ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు బన్సీలాల్ పేట కార్పొరేటర్ హేమలత, పద్మారావు నగర్ టీఆర్ఎస్ ఇంచార్జి పవన్ కుమార్ గౌడ్, హార్టికల్చర్ అధికారి రాఘవేందర్, డీఈ ఆంజనేయులు చిదానందం కాలనీ కి వెళ్ళి అభివృద్ధి పనులు చేపట్టడం కోసం పార్క్ స్థలాన్ని పరిశీలించారు. వారి వెంట చిదానందం కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, అమర్ నాద్, ఉన్నారు.

## పందిళ్ళలో సివిల్ రైట్స్ డే

**హుస్నాబాద్ నవంబర్ 30 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పందిళ్ళ గ్రామంలో హుస్నాబాద్ సీఐ కిరణ్, ఎస్ఐ శ్రీధర్, రెవిన్యూ డిపార్ట్మెంట్ ఆర్ఐ రాములు నాయక్, కలసి సంయుక్తంగా పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా




హుస్నాబాద్ సీఐ కిరణ్ మాట్లాడుతూ.... గ్రామ పెద్దలకు గ్రామ ప్రజలకు ప్రజా ప్రతినిధులకు ఎస్సీ, ఎస్టీ చట్టాల గురించి అవగాహన కల్పించారు. అందరూ కలిసి ఉండాలని ఏవైనా సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడు కోవాలని మరియు ఎస్సీ, ఎస్టీ చట్టాలు అందులో ఉన్న శిక్షల గురించి తెలియజేశారు. గ్రామంలో మతము, కులము అను తారతమ్యం లేకుండా గ్రామస్తులందరూ ఒక తాటిపై నడవాలని ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వస్తే ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్, గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు యాభై శాతం

# రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

**బీఎస్పీ జిల్లా అధ్యక్షులు లింబాద్రి**

**జగిత్యాల నవంబర్ 30 (ప్రజామంటలు):** బిసిలకు యాభై శాతం రిజర్వేషన్లు సాధించడమే బీఎస్పీ లక్ష్యమని ఆ దిశగా నడుస్తున్నామని బిఎస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పుప్పాల లింబాద్రి అన్నారు. బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్ అదేశాల మేరకు బిసిలకు 50 యాభై శాతం రిజర్వేషన్లు అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ....




జనాభా ప్రాతిపదికన బిసిలకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇదే దిశలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారని సోమవారం జగిత్యాల కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు లింబాద్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల నాగరాజు, శ్రీహరి, చంద్రశేఖర్, విజయ్, ప్రకాష్ గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకుడు కాశీనాథంలు మద్దతు తెలిపారు. సోమవారం ధర్నా కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా బీసీ సంఘాలకు చెందిన మేధావులు యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మద్దెల నారాయణ, సంపత్ కుమార్, విజయ్ దేవి సింగ్, రాథోడ్, ప్రవీణ్, శ్యామ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ స్పెషల్ క్యాంపెన్ డే సమావేశం

**ఇబ్రహీంపట్నం నవంబర్ 30 (ప్రజామంటలు):** మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిసెంబర్ నెలలో 3వ, 4వ తేదీ లలో జరగబోవు ఎలక్షన్



స్పెషల్ క్యాంపెన్ డే ను పురస్కరించుకుని నిర్వహించిన సమావేశములో ఓటరు లిస్టు యందు నూతన ఓటరు నమోదు, మరణించిన, వలస వెళ్లిన మరియు వికలాంగ ఓటర్లను గుర్తించడం,తదితర విషయములపై తహశీల్దారు కె. మాహేశ్వర్ బిఎల్ఓ లకు అదేశించడమైనది. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ నాయబ్ తహశీల్దారు కె. పద్మ, గిర్దావార్ కె. గంగాధర్, సీనియర్ సహాయకులు బి. అనురాధ, మండల బిఎల్ఓ లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్టీ హాస్టలు భవనానికి నిధుల పట్ల హర్షం

**ప్రో. నూనావత్ దేవదాస్ నాయక్**

**మల్లాపూర్ నవంబర్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో ధరూర్ క్యాంప్ బసవేశ్వర విగ్రహం దగ్గర ఎస్టీ హాస్టల్ భవన నిర్మాణానికి 1 కోటి 30 లక్షల నిధులు ప్రభుత్వం మంజూరు చేయడం తో పాటు భూమిపూజ చేసిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పట్ల ఎస్టీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు



నూణావత్ దేవదాస్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో దేవదాస్ నాయక్ మాట్లాడుతూ.... తాము చెసిన ఎన్నో ఉద్యమాల ద్వారా నేడు మా గిరిజన విద్యార్థులకు స్వంత హాస్టల్ భవనం సదుపాయం ప్రభుత్వం కల్పిచడం సంతోషకరమణి అన్నారు. దీనికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కి యావత్ గిరిజనుల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్, స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్, కలెక్టర్ రవి వారికి ఎస్టీ యూనియన్ తరుపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో సరెందర్ నాయక్, సర్పంచ్ లు శ్రీనివాస్, సంతోష్ గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలులో పొగలు..

## ఆందోళనకు గురైన ప్రయాణికులు

ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. బుధవారం ఉదయం తిరుపతి స్టేషన్‌లో ఆగి ఉన్న తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలులో ఒక్కసారిగా పొగలు వ్యాపించాయి. దీంతో ప్రయాణికులు ఆందోళనకు





గురయ్యారు. సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది హుటాహుటినా బోగి వద్దకు వెళ్లి పొగలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాల గురించి ఆరా తీశారు. ఈ ఘటనతో ఎలాంటి ప్రమాదం లేదన్న అధికారులు యథావిధిగా రైళ్ల రాకపోకలు కొనసాగించారు.

ఎయిడ్స్ గురించి అవగాహన

# పెంచుకోవడమే నివారణ మార్గం

( నేడు ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం...)

ఎయిడ్స్ బారిన పడి మరణించినవాళ్లను స్మరించుకుంటూ, ఎయిడ్స్ పట్ల అవగాహనా పెంచుకునేలా చేస్తూ ఎయిడ్స్ కారక హెచ్ ఐ.వీ.కి వ్యతిరేకంగా పోరాడడం కోసమే ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి సారిగా 1988 లో ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతి సంవత్సరం డిసెంబర్ ఒకటవ తేదీని ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంగా జరపాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఉద్దేశ్యం. అధిక లైంగిక సంపర్కాల ద్వారానే ఈ వ్యాధి సోకుతుంది. జూన్ 18, 1981న అమెరికాలో మొదటి ఎయిడ్స్ కేసు నమోదయింది. ప్రపంచంలో మొదటి స్థానంలో ఆఫ్రికా ఖండం ఉంది తర్వాతి స్థానంలో భారతదేశం ఉంది. సరైన అవగహన కలిపించకపోవడం, అవగాహనా లేకపోవడం వల్లననే ఎయిడ్స్ వ్యాధి విస్తరిస్తూ వస్తుంది. హెచ్.ఐ. వి. సోకినవాళ్లకు రోగనిరోధక శక్తి తగ్గుతుంది. రోగ నిరోధక శక్తి తగ్గడం వలన అంటురోగాలబారిన పడుతారు. వ్యాధి సోకినా వెంటనే మార్పులు కనిపించవు. కొద్దీ కొద్దిగా మనిషి క్షీణించడం మొదలుపెడతాడు. తనకు తానుగా గ్రహించి వైద్యుల సూచనల మేరకు మందులను వాడితే వ్యాధి తగ్గే అవకాశం ఉంటుంది. ఒక్కప్పుడు హెచ్ ఐ వి సోకినవాళ్లకు మరణమే శరణ్యం అనేలా ఉండేది. వైద్య విధానంలో అనేక ఖగోళ మార్పులు జరిగి నివారణకు వైద్యం అందించి వ్యాధి తగ్గేలా చర్యలు తీసుకునే పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. .ఎవరో చేసిన తప్పులకు కూడా స్త్రీ బలవుతుంది. వ్యాధి సోకిన వాళ్ళను అంటరానివాళ్లుగా చూడడం కూడా ఒక నేరమే. వ్యాధి సోకినవాళ్లకు చేయూతనిచ్చి మనో:ధైర్యాన్ని ఇవ్వాల్సిన బాధ్యత చుట్టూ ఉండే సమాజంపైన ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక కార్యాచరణ రూపొందించి గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణ ప్రాంతం వరకు ఎయిడ్స్ పట్ల చిన్న తరగతులనుంచి కాలేజీ వరకు ప్రతి ఒక్కరికి అవగహన




కలిగించే కార్యక్రమాలను రూపొందించి, నిరంతరాయంగా అమలు చేస్తే ఏయిడ్స్ భూతం పీడ నివారణకు పరిష్కారం లభిస్తుంది.

వై. సంజీవ కుమార్
ప్రెసిడెంట్,స్కై ఫౌండేషన్, సికింద్రాబాద్

పేదల కష్టాన్ని దోచి ఆధాని, అంబానీలకు

# ధారపోస్తున్న మోడీని గద్దె దించండి

**మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి**

**జనగామ నవంబర్ 30 (ప్రజామంటలు):** దేశంలోని బీజేపీ మోడీ పాలనలో నిలువునా ప్రజల కష్టాన్ని దోచి, ప్రభుత్వ ఆస్తులను,తన విధేయులైన ఆధాని,అంబానిలకు ఉదారంగ ధారపోయాడాన్ని, దేశ ప్రజలు వ్యతిరేకిస్తూ మోడీ ప్రభుత్వాన్ని సాగ నంపాలని మాజీ శాసనసభ్యులు సి.హెచ్.రాజారెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో పాతూరి సుగుణమ్మ అధ్యక్షతన జరిగిన పార్టీ జిల్లా సమితి సమావేశంలో రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ విలువలను దెబ్బతిస్తూ ,రాజ్యాంగ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఈడి, సీబీఐ, ఐటి,, ఈసి, వంటి సంస్థలను, ప్రతిపక్ష పార్టీలు, తనను వ్యతిరేకించే వ్యక్తులను బెదిరించి లొంగదీసుకోవడానికి, తమ చేతిలోని ఆయుధాలుగా వాడుతున్నారని,మరో ప్రక్క గవర్నర్లు ప్రతిపక్ష ప్రభుత్వాలను ఇబ్బందులకు గురిచేస్తు,బీజేపీ పార్టీ కార్యకర్తల్లా వ్యవహరించే తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే గవర్నర్ వ్యవస్థను రద్దు చేయ్యాలని కోరారు. గవర్నర్లు మారకపోతే రాజభవన్ ను ముట్టడిస్తామని, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీజేపీ గోబెల్స్ వారసులుగా, అబద్దాలతో ప్రజలను నమ్మించి మోసం చేయ్యడంలో దిట్టలని ప్రజలు గ్రహించాలని కోరారు. ఈ సమావేశంలో ఆకుల శ్రీనివాస్, ఆధిసాయన్న, మంగళంపల్లి



జనార్దన్, సొప్పరి సోమయ్య, రావుల సాధానందం, కూరపాటి విజయకుమార్, చింతకింది అరుణ,తోట రమేష్,పాతురి ప్రశాంత్, బి. వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో సిటి స్కాన్ ప్రారంభం

**పోస్ట్ మెట్రిక్ హాస్టల్ భూమి పూజ చేసిన మంత్రి కొప్పుల, ఎమ్మెల్యే**

**జగిత్యాల నవంబర్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో 1.80 కోట్ల తో నూతనంగా



ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ ను ప్రారంబించిన అనంతరం ధరూర్ క్యాంప్ బసవేశ్వర విగ్రహం దగ్గర 1 కోటి 30 లక్షల ఎస్టీ హాస్టల్ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్రశేఖర్ గౌడ్, కలెక్టర్ జి రవి, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి శ్రీదర్, కౌన్సిలర్ లు పిట్ట ధర్మరాజు, జంబర్తీ రాజ్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి శాక అధికారి మడవి గంగారాం, కౌన్సిలర్ లు, నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి కొప్పుల మాట్లాడుతూ జగిత్యాలను జిల్లా కేంద్రంగా చేయడమే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో అన్ని హంగులతో మౌలిక సదుపాయాలు చేస్తున్నట్లు



తెలిపారు. జిల్లా కేంద్రంలో 300 పడకల ఆసుపత్రిని మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసినట్లు సమగ్ర గిరిజనాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ కు భూమి పూజ చేశామని అన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జగిత్యాల కలెక్టరేట్ భవన ప్రారంభమునకు రానున్నారని అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు కోరుతామని అన్నారు.

రైతు నిరసన దీక్షకు

# సంఘీభావం తెలిపిన న్యాయవాదులు

**ధర్మపురి నవంబర్ 30(ప్రజా మంటలు) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ధరణి పోర్టల్ రద్దు కౌలు రైతుకు రైతుభీమా చెల్లించాలి. రైతు ఋణమాఫీ అమలు చేయాలి. వరిధాన్యం కొనుగోలులో దళారుల చేతివాటం పలు సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ ధర్మపురి మండల కేంద్రంలో రైతుల పక్షాన ఒక్క రోజు రైతు నిరసన దీక్షా కు న్యాయవాదులు గూడ జితేందర్ రెడ్డి అలుక వినోద్ జాజాల రమేష్ సంఘీభావం తెలిపారు



## రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం

**మంత్రి హరీష్ రావు**

**హైదారాబాద్ నవంబర్ 30 (ప్రజామంటలు):** విద్వేష పూరిత సిద్ధాంతం, విభజన రాజకీయాలే ప్రధాన భూమికగా పని చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలి జాతీయ సంపద, సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ, రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్ధంగా దేశాన్ని ఏలుతున్న శక్తుల పట్ల అప్రమత్తంగా వుండాలని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి టి. హరీష్ రావు



అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ చెపట్టిన రాజ్యంగ ప్రచారొద్యమ కరపత్రాలను సిద్దిపేట తన క్యాంపు కార్యాలయంలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం సోదరభావం పునాదిగా డాక్టర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ జనవరి 26 గణతంత్ర దినోత్సవం వరకు రెండు నెలల పాటు రాజ్యంగంపై ప్రచారం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకం దార్ల సహకార యూనియన్ చైర్మన్ పొచబోయిన శ్రీహరి యాదవ్, టిఎస్ యంఆర్ పిఎస్ జాతీయ వర్కింగ్ అధ్యక్షుడు గుర్రాల శ్రీ నివాస్, జాతీయ మాల మహానాడు జాతీయ నాయకులు కరికె శ్రీనివాస్, డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్,దళిత బహుజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు దేవి రవీందర్, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి. వినయ్, డిబిఎఫ్ నాయకులు ఎల్లమ్మ, పి. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై

## ప్రమాదకరంగా వాటర్ వర్క్స్ పనులు

**పత్తా లేని హెచ్చరిక బోర్డులు, సేఫ్టీ రోప్ లు**

**సికింద్రాబాద్ నవంబర్ 30 (ప్రజామంటలు):** వాటర్ వర్క్స్ మరమ్మత్తు పనుల్లో ప్రమాదాలు ఎన్ని జరుగుతున్నా సంబందిత అధికారులు, సిబ్బంది మాత్రం తమ నిర్లక్ష్యం వీడటం లేదు. బుధవారం సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్



పల్లిలో సాక్షాత్తు వాటర్ వర్క్స్ జీఎం ఆఫీస్ ఎదురుగా మెయిన్ రోడ్డుపై ఉన్న మ్యాన్ హెూల్ లో దిగిన సిబ్బంది ఎలాంటి హెచ్చరిక బోర్డులు, సేఫ్టీ లేకుండానే పనులు నిర్వహించారు. వేలాది వాహనాలు నడిచే ప్రధాన రహదారి పై ఇలా హెచ్చరించే సైన్ బోర్డులు, సేఫ్టీ రోప్ లాంటివి పెట్టకపోవడంపై పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఏదేని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారనేది వాటర్ వర్క్స్ అధికారులు చెప్పాలి....వాటర్ వర్క్స్ పనుల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీ ఎన్ని సార్లు ఆదేశాలు జారీ చేసినప్పటికీ కింది స్థాయి అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడం గమనార్హం.

## కేంద్రంలో "బీసీ మంత్రిత్వశాఖ" ఏర్పాటు చేయాలి

**జనాభాగణనలో "కులగణన చేపట్టాలి"**

**కేంద్రానికి జాతీయ బీసీ సదస్సు డిమాండ్**

**కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటుకు అడ్డంకేమిటి?**

**డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు**

**హైదరాబాద్ నవంబర్ 30 (ప్రజామంటలు):** దేశంలోని బీసీల సమున్నత లక్ష్యాల సాధనకు కేంద్ర ప్రభుత్వం "బీసీ మంత్రిత్వ శాఖ" ఏర్పాటుకు ముందుకు రాకపోవడం విచారకరమని రాష్ట్రం బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్



వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. "కులగణన" చేపట్టాలన్న బీసీల డిమాండ్‌ను మన్నించకపోవడం, 2011 కులగణన వివరాలను ప్రకటించకపోవడం బీసీలపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అన్నారు.దేశంలో 56% జనాభా కల్గిన బీసీల అభివృద్ధికి, సంక్షేమానికి ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం చేయడం ఇది ప్రజాస్వామ్యం ఎలా అవుతుంది అని డా? వకుళాభరణం అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో "కేంద్రలో బీసీమంత్రిత్వశాఖ ఏర్పాటు, "జనాభా గణనలో కులగణన", చేపట్టాలనే అంశంపై జాతీయ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమార స్వామి అధ్యక్షత వహించారు. సమన్వయ కర్తగా బీసీ ఫెడరేషన్‌కులాల సమితి అధ్యక్షుడు బెల్లాపు దుర్గారావు వ్యవహరించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం పాల్గొని కీలక ఉపన్యాసం ఇచ్చారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com